# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




సంపుటి:13 | సంచిక:168 | గురువారం | నవంబర్ 07, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana

# అమెరికాలో అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. తాజాగా విస్కాన్సిన్‌లో గెలుపుతో మ్యాజిక్ ఫిగర్ (270)ను దాటి 277 ఎలక్టోరల్ ఓట్లతో ఘన విజయం సాధించారు. దీంతో ఆయన అగ్రరాజ్యం అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. అమెరికా ప్రజలు ట్రంప్ వైపు మొగ్గు చూపటంతో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌కు నిరాశ ఎదురైంది.దీంతో అమెరికా చరిత్రలో ఒకసారి అధ్యక్షుడిగా పనిచేసి, కొంత విరామం తర్వాత మళ్లీధ్యక్షుడైన గ్రోవర్ క్లీవ్‌లండ్ తర్వాత రెండో వ్యక్తిగా ట్రంప్ నిలిచారు. గ్రోవర్ 1884, 1892 ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందారు. ట్రంప్ 2016లో తొలిసారి అధ్యక్షుడిగాపనిచేశారు. పలు కీలక అంశాలు ట్రంప్ విజయానికి దోహదపడ్డాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ, అక్రమ వలసలు వంటి పలు అంశాల్లో ట్రంప్ వైఖరి ఓటర్లను ఆకర్షించి నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఈసారి ట్రంప్‌నకు యువ ఓటర్ల భారీగా మద్దతు ఇచ్చినట్లు సమాచారం.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ప్రధాన సమస్యగా ఉంది. చాలామంది అమెరికన్లు అధిక ధరలతో సతమతమయ్యారు. నాలుగింట ఒకవంతు అమెరికన్లు మాత్రమే దేశ ప్రస్తుత పరిస్థితులతో సంతృప్తిగా ఉన్నారు. మూడింట రెండొంతుల మంది ఆర్థిక రంగంపై పెదవి విరిచినట్లు ఓ నివేదికలో తేలింది. ఆర్థిక వ్యవస్థ అంశంలో బైడెన్ ప్రభుత్వంపై అమెరికన్లలో కొంత వ్యతిరేకత ఉంది. అధ్యక్షుడు జో బైడెన్ ఆమోదం రేటింగ్ జాతీయ స్థాయిలో పడిపోయింది. 10 మంది ఓటర్లలో నలుగురు మాత్రమే ఆయన పనితీరును ఆమోదించారు. ఇది ట్రంప్‌నకు కొంత అనుకూలంగా మారింది.బలహీనంగా మారిన ఆర్థిక వ్యవస్థను ట్రంప్ గాడిన పెట్టగలరని చాలా మంది ఓటర్లు బలంగా నమ్మారు. ఎన్నికల ప్రచారంలోనూ అమెరికా ఆర్థిక వ్యవస్థలో సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ బైడెన్ ప్రభుత్వంపై ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నాలుగేళ్ల క్రితంతో పోలిస్తే ఇప్పుడు మీరు మెరుగ్గా ఉన్నారా అంటూ ఓటర్లను ట్రంప్ సూటిగా ప్రశ్నించారు. దిగుమతులపై సుంకాల అంశంలో ట్రంప్‌వైపే ఓటర్లు మొగ్గు చూపారు.వలస విధానం విషయంలో ట్రంప్‌పై సానుకూలత ఉంది. ఆయన వలస సమస్యలను సమర్థంగా పరిష్కరించగలరని మెజారిటీ ఓటర్లు బలంగా నమ్మారు.

మిగతా 2లో

# కడప ఎస్పీ బదిలీ.. మరో సీఐ సస్పెండ్

## పవన్, లోకేశ్, అనితలపై వర్రా రవీంద్రారెడ్డి అసభ్యకర పోస్టులు

## రవీంద్రారెడ్డిపై చర్యలు తీసుకోక పోవడంపై ప్రభుత్వం ఆగ్రహం



ప్రజాభూమిప్రతినిధి,కడప :-

కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజును ప్రభుత్వం బదిలీ చేసింది. వైఎస్సార్సీపీ నేత వర్రా రవీంద్రరెడ్డిపై చర్యలు తీసుకోకపోవడంపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. అసభ్యకర పోస్టులపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ప్రభుత్వం సీరియస్ అయింది. దీంతో కడప ఎస్పీని బదిలీ చేసింది. అదే విధంగా కడప జిల్లాలో మరో సీఐను సైతం సస్పెండ్ చేసింది.వైఎస్సార్సీపీ నేత వర్రా రవీంద్ర రెడ్డిని అరెస్ట్ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఫిర్యాదులు వచ్చాయి. చంద్రబాబు, పవన్, లోకేశ్, అనితపై వర్రా రవీంద్రరెడ్డి అసభ్యకర పోస్టులు పెట్టారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌కు కడప ఎస్పీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని హర్షవర్ధన్‌రాజుకు ఆదేశాలు జారీ అయ్యాయి.

చంద్రబాబు చేసే పాపానికి పదింతల శిక్ష లోకేష్ అనుభవిస్తారు : విజయసాయి రెడ్డి



2



విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా శంబంగి

# డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం

## రూ.1000 కోట్ల పెట్టుబడులు, రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యం



సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
మీడియాకు వివరాలు తెలిపిన మంత్రి పార్థసారథి
వరల్డ్ డ్రోన్ డెస్టినేషన్ గా ఏపీ...
డ్రోన్ హబ్ గా ఓర్వకల్లు
రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యంగా చర్యలు

2

# చంద్రబాబు 5 నెలలకే చుక్కలు చూపిస్తున్నారు : షర్మిల



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విద్యుత్ చార్జీల సర్దుబాటును వ్యతిరేకిస్తూ విజయవాడ ధర్నాచౌక్‌లో పీసీసీ చీఫ్ షర్మిల ఆందోళనకు దిగారు. కరెంటు బిల్లు-జేబుకు చిల్లు, వైసీపీ పాపం-కూటమి శాపం అంటూ నినాదాలు చేశారు. విద్యుత్ చార్జీల సర్దుబాటుపై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వారంతాడిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చిన 5 నెలలకే చంద్రబాబు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఇది ప్రజలకు షాక్ కదా? వాళ్లేం పాపం చేశారు? మీకు ఓట్లు వేయడమే వారికి శాపమా? అని ఆమె ప్రశ్నించారు.

మిగతా 2లో

# అతి మంచితనం చేతకానితనం కాకూడదు

## పోలీస్ వ్యవస్థను నెల రోజులలో గాడిన పెడ్తాం:చంద్రబాబు

# అమిత్ షాతో పవన్ కల్యాణ్ సమావేశం

న్యూఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీలో సమావేశం అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి అమిత్ షాను పవన్ కలి శారు. సహకారశాఖ నుంచి నిధుల కేటాయింపుపై చర్చించినట్లు సమాచారం. అదే విధంగా రాష్ట్రానికి నిధుల కేటాయింపుపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.



# ల్యాండ్ గ్రాబింగ్, ప్రొహిబిషన్ బిల్లులకు కేబినెట్ ఆమోదం

-పిఠాపురం అభివృద్ధి మండలి ఏర్పాటు.. -సీఆర్డీఏ పరిధి పెంపు..

-పంచాయితీ రాజ్ బిల్లుల బకాయిలు చెల్లింపు..

-జ్యుడీషియల్ ఆఫీసర్‌ల వయో పరిమితి పెంపు -కేబినెట్ ఆమోద ముద్ర

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో కొనసాగుతున్న, పూర్తి అయిన పనులకు సంబంధించి 2014-15 నుంచి 2018-19 సంవత్సరాలకు బిల్లులు చెల్లింపులకు ఎపి కేబినెట్‌లో ఆమోదముద్ర వేసింది. ఏపీ లాండ్ గ్రాబింగ్ ప్రొబిషన్ ముసాయిదా బిల్ 2024 ను ఏపీ లాండ్ గ్రాబింగ్ ఆక్ట్ 1982 స్థానంలో తీసుకురావడానికి మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నేడు జరిగిన మంత్రి మండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా 10 అంశాలపై చర్చించారు.ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆక్ట్ 1984 ను సవరణ చేసి రిటైర్మెంట్ వయసును జ్యుడీషియల్ ఆఫీసర్‌లకు 60 నుండి 61 కి మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది 1.11.24 నుంచి అమలులోకి రానుంది.

మిగతా 2లో

## ఆర్ & బీ అధికారుల పని తీరుపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం..!

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
ఆర్ & బీ రివ్యూలో అధికారుల పని తీరుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. నిద్రమత్తు వీడి రోడ్ల రిపేర్లు చేయాలన్నారు మంత్రి. వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా మీనమేషాలు లెక్కించడం ఏంటి అని ప్రశ్నించారు. మాటలు కాదు.. రిజల్ట్ కావాలి. మీరేమో ప్రతీ రివ్యూలో రోడ్లు బావున్నాయని చెబుతారు. ప్రజలు రోడ్లు బాలేవంటున్నారు. అసలు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారా అని స్టేట్ రోడ్స్ అధికారులపై సీరియస్ అయ్యారు మంత్రి.అలాగే ప్యాచ్ వర్క్ లు చేయడానికి ఇంత ఆలస్యం ఎందుకు అవుతుంది అని ప్రశ్నించిన మంత్రి.. మనం ప్రజల కోసం పనిచేస్తున్నామన్న స్పృహ ఉండాలి. పాట్ హోల్స్ నింపకుండా ఏం చేస్తున్నారు అని అడిగిన కోమటిరెడ్డి.. ప్రతీవారం రివ్యూ చేయండని స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రెటరీ శ్రీమతి దాసరి హరిచందనకు ఆదేశాలు జారీ చేసారు.

# అమెరికాలో అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం




మొదటిపేజీ తరువాయి
తాను అధికారంలోకి వస్తే అక్రమంగా వలస వచ్చిన వారిని వెనక్కి పంపుతానని ట్రంప్ విస్పష్టంగా ప్రకటనలు చేయడం ఆయనకు సానుకూలంగా మారింది. మొత్తం వలస విధానాన్నే మారుస్తానని ట్రంప్ పలు ప్రచారాల్లో తేల్చి చెప్పడం వల్ల శ్వేత జాతి ఓటర్లలో మద్దతు పెరిగింది.అక్రమంగా అమెరికాలో నివసిస్తున్న వారికి జన్మించిన పిల్లలకు ఉన్న జనన హక్కు విధానాన్ని సమీక్షిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. శరణార్థి విధానాలనూ సమీక్షిస్తానని చెప్పడం వంటివి ఓటర్లను ఆకర్షించాయి. ప్రపంచంలోనే అత్యంత భారీ డిపోర్టేషన్ చేపడతానన్న ట్రంప్, వాగ్దానానికి భారీస్థాయిలో మద్దతు వచ్చింది.

అటు బైడెన్ హయాంలో సరిహద్దుల్లో అక్రమ వలసలు రికార్డు స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఈ విషయంలో ఓటర్లు ట్రంప్‌నే ఎక్కువగా విశ్వసిస్తున్నట్లు పోల్స్ కూడా చెప్పాయి.క్యాపిటల్ అల్లర్లు, వరుస కేసుల్లో నేరారోపణలు, ఓ కేసులో దోషిగా తేలడం వంటి పరిస్థితులు ఎదురైనప్పటికీ ట్రంప్ దూకుడు కనబర్చారు. ప్రజల్లో ఆయనకు మద్దతు ఏడాది పొడవునా 40 శాతం లేదా అంతకంటే ఎక్కువే కొనసాగింది. చాలా మంది రిపబ్లికన్లు ఆయన్ను రాజకీయ కుట్రలకు బాధితుడిగా పరిగణించడం ఓటర్లలో సానుభూతి పెరిగింది. యూనియన్ వర్కర్ల వంటి సంప్రదాయ డెమోక్రటిక్ మద్దతుదారులను రిపబ్లికన్ల దిశగా ఆకట్టుకునేందుకు ట్రంప్ కృషి చేశారు. దిగుమతులపై సుంకాల ద్వారా అమెరికన్ పరిశ్రమ వర్గాలను పరిరక్షిస్తానని హామీ ఇచ్చి వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు.నిరంకుశ నేతలతో స్నేహం చేయడం ద్వారా ట్రంప్ అమెరికా మిత్రపక్షాలను అణగదొక్కారనే ఆరోపణలు ఉన్నా ఆయన మాత్రం అనూహ్య వైఖరినే తన బలంగా ప్రచారం చేసుకున్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు పెద్ద యుద్ధాలు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. బైడెన్ పాలనలో అమెరికా బలహీనంగా ఉందని, ఉక్రెయిన్, ఇజ్రాయెల్‌లకు భారీగా నిధులు పంపుతోందని ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ట్రంప్‌నకు కలిసొచ్చింది.

మెజారిటీ ఓటర్లు హారిస్‌తో పోలిస్తే ట్రంప్‌ను బలమైన నేతగా పరిగణించారు.ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంలో బైడెన్ ప్రభుత్వ విధానాల వల్ల అమెరికాలోని ముస్లిం ఓటర్లలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇది ట్రంప్‌నకు అనుకూలంగా మారింది. ఇజ్రాయెల్ విషయంలో బైడెన్-హారిస్ ద్వయం విధానాల మూలంగా 40వేల మంది పాలస్తీనీయులు హతమయ్యారని అమెరికాలో స్థిరపడిన అరబ్బులు భావిస్తున్నారు. సాధారణంగా ప్రవాసులంతా డెమోక్రటిక్ పార్టీకి ఓటు వేసేవారే, కానీ, డెమోక్రట్లు పశ్చిమాసియాలో అనుసరించిన విధానాల కారణంగా ప్రవాస అరబ్బులకు వారిపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇది ట్రంప్‌నకు లాభం చేకూర్చింది. అమెరికా తలరాతను నిర్ణయించే స్వింగ్ స్టేట్స్‌లో ఒకటైన మిషిగన్‌లో అధికసంఖ్యలో అమెరికన్ ముస్లిం ఓటర్లు ఉన్నారు. వీరే ఓట్లే మిషిగన్‌లో ట్రంప్‌నకు విజయాన్ని కట్టబెట్టాయి. అరబ్, ఇజ్రాయెల్ పరిణామాలు పెన్సిల్వేనియాలోనూ ప్రభావం చూపాయి. అక్కడ ట్రంప్ వైపే ఓటర్లు మొగ్గుచూపారు.

# ల్యాండ్ గ్రాబింగ్, ప్రొహిబిషన్ బిల్లులకు కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి
అలాగే ఏపీ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ సవరణ బిల్లుకు 2024 కు కేబినెట్‌లో ఆమోదం లభించింది. ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్ 2024, ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్ ఇన్ ఇండియన్ మేడ్ ఫారం లిక్కర్ ఆర్డినెన్స్ 2024లకు కూడా మంత్రివర్గం అంగీకారం తెలిపింది.కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీని కుప్పం హెడ్ క్వార్టర్‌గా నాలుగు మండలాలు ఒక మున్సిపాలిటీని కవర్ చేస్తూ ఏర్పాటు చేయడం ద్వారా సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ పేదరిక నిర్మూలనకు తీసుకునే చర్యలకు క్యాబినెట్‌లో ఆమోదం లభించింది. పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడ)ని పిఠాపురం హెడ్ క్వార్టర్‌గా ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తద్వారా పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు.సత్తెనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1069.55 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం, పల్నాడు జిల్లాలోని 92 గ్రామాలు, ఆరు మండలాలు, బాపట్ల జిల్లాలోని ఐదు మండలాలు 62 గ్రామాలను తిరిగి సీఆర్డీఏ పరిధిలోకి 8352.69 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ క్యాబినెట్‌లో ఆమోదం తెలిపారు. అలాగే పిఠాపురం అభివృద్ధి మండలి ఏర్పాటునకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.2024-25 విద్యా సంవత్సరం నుంచి పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లను నేరుగా కళాశాల బ్యాంక్ అకౌంట్లోకి పంపేలా మంత్రివర్గం ఆమోదించింది.

ఈ విధానం వల్ల కోర్సు ముగిసిన వెంటనే విద్యార్థికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు జారీ అవుతాయని మంత్రిమండలి భావిస్తోంది. 2024 జూన్ 24 నుంచి 2024 అక్టోబర్ 23 వరకు కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.

## డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం, మంత్రి పార్థసారథి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.

డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రూ.1000 కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా డ్రోన్ పాలసీకి రూపకల్పన చేసినట్టు తెలిపారు. డ్రోన్ రంగంలో రూ.3 వేల కోట్ల రాబడి సాధ్యమవుతుందని, 40 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ డ్రోన్ గమ్యస్థానంగా ఏపీ... డ్రోన్ హబ్ గా ఓర్వకల్లును తీర్చిదిద్దుతామని మంత్రి పార్థసారథి వివరించారు. 300 ఎకరాల్లో డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్ అండ్ డి ఫెసిలిటీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని... రాష్ట్రంలో 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. 20 రిమోట్ పైలెట్ ట్రైనింగ్ కేంద్రాలు నెలకొల్పుతామని, 25 వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తామని చెప్పారు. డ్రోన్ రంగంలో పరిశోధన చేసే విద్యాసంస్థలకు రూ.20 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని మంత్రి వివరించారు.

ఇక, 2014-18 మధ్య నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ఆమోదం లభించిందని వెల్లడించారు. ఈ కేబినెట్ సమావేశంలోనే ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0ని కూడా ఆమోదించారని తెలిపారు. డేటా సెంటర్లు అనేది అతి పెద్ద మార్కెట్ గా ఉందని... ముంబయి, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో డేటా సెంటర్లు నెలకొల్పుతున్నారని... హైదరాబాద్ కంటే భూముల విలువ చౌకగా ఉన్నప్పటికీ పెట్టుబడిదారులు మన రాష్ట్రానికి రావడంలేదని మంత్రి పేర్కొన్నారు. ఈ మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0కి ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు.

## చంద్రబాబు చేసే పాపానికి పదింతల శిక్ష లోకేష్ అనుభవిస్తారు : విజయసాయి రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తల పై తప్పుడు కేసులు పెడుతున్నారు అని విజయసాయి రెడ్డి ఆరోపించారు. రెండు రోజుల్లో కూటమి ప్రభుత్వం 100 మందిని అరెస్టు చేశారు అని చెప్పిన ఆయన చంద్రబాబు చేసే పాపాలు నాగుపాములై లోకేష్ ను కాటేస్తాయి అన్నారు. చంద్రబాబు చేసే పాపానికి పదింతలు శిక్ష లోకేష్ అనుభవిస్తారు. అధికారం శాశ్వతం కాదనే అంశాన్ని చంద్రబాబు గుర్తుపెట్టుకోవాలి అని సూచించారు.ఇక వైసీపీ కార్యకర్తలపై అక్రమంగా థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారు. ఋషికొండ అద్భుతమైన కట్టడం, రాష్ట్రానికి తలమానికం. కానీ రుషికొండ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో తెలియని మూర్ఖుడు, అసమర్థుడు చంద్రబాబు అని అన్నారు. కానీ ఆ ఋషికొండ భవనాలపై చంద్రబాబు రాజకీయం చేస్తున్నారు. అయితే జమిలీ ఎన్నికలు కచ్చితంగా వస్తాయి. పార్లమెంటు, ఎమ్మెల్యే స్థానాలు కచ్చితంగా పెరుగుతాయి. 2027 తర్వాత మేమే మళ్ళీ అధికారంలోకి వస్తాము అని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

# అతి మంచితనం చేతకానితనం కాకూడదు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేస్తున్న సోషల్ మీడియా ప్రచారంపై క్యాబినెట్ సమావేశానికి ముందు చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రభుత్వాన్ని కించపరిచే పోస్టులపై ఉదాసీనత తగదంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చర్చ లేవనెత్తారు. అసభ్య, అవాస్తవ పోస్టులపై ఫిర్యాదులు వస్తున్నా కొందరు పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో క్రియాశీలకంగా వ్యవహరించిన కొందరు అధికారులే ఇప్పుడూ కీలక పదవుల్లో ఉన్నారనే అంశంపైనా కీలక చర్చ జరి గింది. మంత్రివర్గ సమావేశం ముగిశాక రాజకీయ అంశాలపై సీఎం చర్చించారు. కొందరు అధికారుల తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పలు జిల్లాల ఎస్పీలు మంత్రుల ఫోన్లకు సరిగా స్పందించట్లేదని వారు వ్యాఖ్యానించారు. కింద స్థాయిలో డీఎస్పీ, సీఐలపై నెపం నెట్టి తప్పుకుంటున్నారని ఆరోపించారు. ఇంట్లో మహిళల్ని కించపరిచేలా పెడుతున్న పోస్టులకు తట్టుకోలేకే తానూ తీవ్రంగా స్పందించాల్సి వచ్చిందని పవన్ కల్యాణ్ అన్నట్లు సమాచారం.గత ప్రభుత్వం నుంచే కొందరు పోలీసులు ఇలా తయారయ్యారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ నెల రోజుల్లో వ్యవస్థను గాడికి తెద్దామని చంద్రబాబు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అసత్య పోస్టులను ఇకపై ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరిం చారు. సోషల్ మీడియా పోస్టులకు తన ఇంటి ఆడబిడ్డలు కంటతడి పెట్టుకో వటం చూసి తట్టుకోలేక పోయానని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఫేక్ పోస్టులతో ఆడ బిడ్డలు బయట తిరగలేని పరిస్థితులు ఉంటే సీరియస్ యాక్షన్ ఉండాలని మంత్రివర్గం అభిప్రాయపడింది. కొన్ని సంఘటనల్లో మహిళ లేదా బాలికపై అత్యాచారం జరిగిందని, జరగలేదనీ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ చర్చ జరగటం సబబు కాదని అన్నారు. అత్యా చారం జరిగిందా లేదా అనే అంశంపై చర్చ కు తావు ఇవ్వకుండా బాధితురాలు గౌరవప్రదంగా తిరిగే వాతావరణం కల్పించాలని మంత్రివర్గం అభిప్రాయపడింది.రుషికొండ భవనాలు ఏం చేద్దాం అనే అంశపైనా చర్చించారు. ప్రజాధనం ఏ విధంగా దుర్వినియోగం జరిగిందో అందరికీ తెలిసేలా చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబా బు అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం జరిగిన తీరును విద్యార్థులు, యువత వివిధ వర్గాలకు తెలిసేలా రుషికొండ భవనాలు చూపించాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. జగన్ ప్రభుత్వంలో చట్టాలు పక్కన పెట్టి మరీ, ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు చేసిన పోలీసులు ఇప్పుడు మంచి చేయమన్నా చేయట్లేదని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విమర్శించారు. మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై అంతర్గ తంగా చర్చించారు. పవన్ కల్యాణ్ మంత్రివర్గ సమావేశానికి రాకముందే సోషల్ మీడియా పోస్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చ ప్రారంభించారు. మన అతి మంచితనం చేతకాని తనం కాకూడదు అంటూ సీఎం సీరియస్ వ్యాఖ్యలు చేశారు.చర్చ జరుగుతున్నప్పుడే పవన్ కల్యాణ్ మంత్రివర్గ సమావేశానికి వచ్చారు. తాను ఎందుకు అంత తీవ్రంగా స్పందిం చాల్సి వచ్చిందో పవన్ కల్యాణ్ మంత్రులకు తెలిపారు. తన ఇంట్లో మహిళలపైనా, లోకేశ్ కుటుంబంపైనా, పిల్లలపైనా ఇష్టానుసారంగా పోస్టులు పెడితే ఎలా సహిస్తామని నిలదీశారు. గత ప్రభుత్వ పెద్దలు ఏదైనా చెప్తే ముందూ వెనకా ఆలోచించకుండా పోలీసులు వ్యవహరించారన్న పవన్, మనం అలా కాకుండా చట్టప్రకారం పనిచేయమన్నా మీనమేషాలు లెక్కిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.మన మంచితనం చేతకాని తనం అనే భావన వెళ్తుంటే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్ర బాబు స్పష్టంచేశారు. వ్యవస్థను గాడిలోకి తెచ్చి శాంతి భద్రతల పరిరక్షణ అంటే ఏమిటో చూపిద్దామన్నారు. గత ప్రభుత్వ హ్యాంగోవర్ వీడని అధికారులు వల్లే సమస్యలు వస్తున్నాయని సీఎం మండిపడ్డారు.

## చంద్రబాబు 5 నెలలకే చుక్కలు చూపిస్తున్నారు : షర్మిల




మొదటిపేజీ తరువాయి
గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తప్పులు చేసింది కాబట్టే.. ప్రజలు వారికి బుద్ది చెప్పారన్నారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల. జగన్ ప్రజలపై రూ.35 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపారని.. ఇప్పుడు చంద్రబాబు ఇదే తప్పు చేస్తే.. ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలపై ఇంత భారం మోపడం అన్యాయం కాదా అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయవాడలో ధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల లాంతర్లు చేతపట్టి వినూత్నంగా నిరసన చేశారు. నేటి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదు నెలల పాలనలోనే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు చంద్రబాబు అంటూ మండిపడ్డారు షర్మిల. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తప్పు చేస్తే.. ఇప్పుడు శిక్ష ప్రజలకా అంటూ ప్రశ్నించారు. ఈ విషయంలో కేంద్రంతో చంద్రబాబు చర్చలు జరిపి.. ప్రజలపై భారం లేకుండా చూడాలని కోరారు. గత ప్రభుత్వాన్ని ఒక చేత్తో ఇస్తున్నారు.. మరో చేతితో తీసుకుంటున్నారన్నారని.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇస్తుంది పావల అయితే.. ప్రజల నుంచి వసూలు చేస్తుంది రూపాయి అని విమర్శించారు. అసలు సూపర్ సిక్స్ పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేంద్రంలో ఎన్డీఏ అధికారంలో ఉందంటే.. ఏపీ ఎంపీలే కారణమని.. వెంటనే కేంద్రంతో మాట్లాడి విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపకుండా చంద్రబాబు బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రజలు ఏం పాపం చేశారు.. ఓట్లు వేసి గెలిపించడమే పాపమా అన్నారు షర్మిల. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచారని చంద్రబాబు ప్రతిపక్ష నేత హోదాలో ఆవేదన వ్యక్తం చేశారని.. అప్పుడు ఏకంగా రూ.35వేల కోట్ల భారం మోపారని చంద్రబాబు ఏడ్చినంత పని చేశారన్నారు. తమ టీడీపీ అధికారంలో ఉంటే ఈ భారాలు ఉండేవి కాదని.. 30 శాతం ఛార్జీలు తగ్గించే వాళ్లమని ఆయన చేసిన వ్యాఖ్యల్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వంపై ఇన్ని మాటలు మాట్లాడిన చంద్రబాబు.. నాలుగు నెలల్లోనే ప్రజలపై రూ. 17వేల కోట్ల భారం ఎలా మోపుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తప్పులు చేస్తేనే కూటమి పార్టీలకు ప్రజలు అధికారం ఇచ్చారన్న సంగతి మర్చిపోకూడదన్నారు షర్మిల. గత ప్రభుత్వం తప్పు చేస్తే విచారణ చేసి శిక్షించాలని.. అంతేకాని ప్రజలపై ఇలా భారం మోపడం సరికాదన్నారు. రాష్ట్రంలో వరదలతో ప్రజలు నష్టపోయారని.. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయన్నారు. ఇలాంటి కష్ట కాలంలో వారిపై భారం మోపడం ఏంటని ప్రశ్నించారు. ఏపీ ప్రజలకు ఇంత కష్టం వస్తే కేంద్రం ఎందుకు ఆదుకోవడం లేదన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక హోదా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అన్ని వెన్నుపోట్లేనని.. అన్నీ మోసాలేనని ధ్వజమెత్తారు. ఇంత అన్యాయం జరుగుతున్నా చంద్రబాబు ఎందుకు కేంద్రాన్ని నిలదీయడం లేదని.. ఇప్పుడు తీసుకున్న నిర్ణయాలను రోల్ బ్యాక్ చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలన్నారు. వెంటనే విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

## విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా శంబంగి



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
విజయనగరం స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలుపుకోవాలని భావిస్తోంది. గతంలో ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ వైఎస్ఆర్‌సీపీ నాయకత్వం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించడంతో ఆయనపై అనర్హత వేటు పడింది.రెండున్నరేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో మొత్తం 34 జడ్పీటీసీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ 389 ఎంపీటీసీ స్థానాలకు గానూ 389 స్థానాల్లో విజయం సాధించింది. స్థానిక సంస్థల్లో ఉన్న బలం సాధారణ పరిస్థితుల్లో వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల్లో పైచేయి సాధించేందుకు దోహదపడుతుంది. తాజాగా వైసీపీ అభ్యర్థిని ప్రకటించారు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థిగా శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఫైనల్ అయ్యారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని వైసీపీ భావిస్తుంటే.. తామే ఆ స్థానాన్ని కైవసం చేసుకోవాలని కూటమి భావిస్తోంది. చివరికీ ఎవరూ విజయం సాధిస్తారో వేచి చూడాలి.

## భూ కబ్జాలపై ప్రతి రోజూ వేల కొద్ది ఫిర్యాదులు వస్తున్నాయి : మంత్రి అనగాని

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్.. రాష్ట్ర చరిత్రలో గొప్ప మైలురాయి అని రెవిన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ చట్టం భూములను కబ్జా చేసే వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుంది. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో వైసీపీ గూండాలు విచ్చలవిడిగా భూ కబ్జాలకు పాల్పడ్డారు అని చెప్పిన మంత్రి అనగాని.. మా ప్రభుత్వానికి భూ కబ్జాలపై ప్రతి రోజూ వేల కొద్ది ఫిర్యాదులు వస్తున్నాయి అన్నారు.ఇక రాష్ట్రంలోని అన్ని రకాల భూములకు ఈ చట్టం వర్తిస్తుంది. కబ్జాలకు పాల్పడిన వారికి 10 నుండి 14 ఏళ్ల పాటు శిక్షతోపాటు భారీ స్థాయిలో అపరాధ రుసుము. కబ్జాదారునికి అక్రమాస్తులు ఉంటే వాటిని కూడా భూ కబ్జాలుగా పరిగణించి జప్తు చేస్తాం. భూ కబ్జా కేసుల కోసం ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తాం. బాధితులు కోర్టుకైనా వెళ్లవచ్చు లేదా కలెక్టర్ నాయకత్వంలోని కమిటీకైనా ఫిర్యాదు చేయవచ్చు అని అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

దక్షిణ మధ్య బంగాళాఖాతం పై సగటు సముద్ర మట్టానికి 3.1 కి. మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నది. ఆవర్తన ప్రభావం వల్ల ఏపీలో రాబోయే మూడు రోజులు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. యానాం లో దిగువ ట్రోపో ఆవరణం లో ఉత్తర /ఈశాన్య దిశగా గాలులు వీస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. ఈ మూడు రోజుల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణము కంటే 2 నుండి 4 డిగ్రీలు అధికము గా నమోదు అయ్యే అవకాశము ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

3 గురువారం నవంబర్, 7, 2024 Thursday, November 7, 2024

ప్రజాభూమి

కాకినాడ/రాజమహేంద్రవరం

## ఎర్రవరం లో పొలం పిలుస్తోంది రా పంటల భీమాపై రైతులకు అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామం నందు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ అనే పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి రూ.6000 ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ పథకం లబ్దిదారులు అందరూ పి ఎం జె జె బి వై ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం నందు రూ.436 (రైతుల వయసు 50 సంవత్సరాల లోపు) మరియు పి ఎం ఎస్ బి వై ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన నందు రూ.20/- (రైతుల వయసు 70 సంవత్సరాల లోపు) ఉన్నవారు ప్రీమియం చెల్లించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.2, లక్షల రూపాయల ప్రమాద భీమాకు అర్హులు అవుతారు అని తెలిపారు. పీఎం ఎఫ్ బి వై - ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అనే పథకం ద్వారా ఈ క్రింది పంటలకు పంట భీమా వర్తింపచేయడం జరిగింది. పంట రుణం తీసుకోని రైతులు(నాన్ లోనీ ఫార్మర్స్ ) చెల్లించవలసిన ప్రీమియం వివరాలు పంటల వారీగా .వరి ఒక ఎకరానికి రూ.630 చివరి డిసెంబర్ 31 వ తేదీ మినుము మరియు పెసలు ఒక ఎకరానికి రూ.300 చివరి వచ్చే డిసెంబర్15 తేదీన పైన తెలిపిన పథకాల రిజిస్ట్రేషన్ కొరకు ప్రీమియం చెల్లించుటకు దగ్గరలోఉన్న సి ఎస్ సి (మీ సేవ ఆధార్ సెంటర్) ని సంప్రదించగలరు.ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బసా.మహాలక్ష్మి ప్రసాద్ మైరాల కనకరావు , గ్రామ ఉద్యానవన సహాయకులు జి.నానిబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## ఐ లాస్ మహాసభలను జయప్రదం చేయండి

- ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ
- ఐలాజ్ రాష్ట్ర కన్వీనర్ బుగత శివ
- ఐలాజ్ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాభూమి ప్రత్తిపాడు




ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్(ఐలాజ్ )మొదటి రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 8న అన్నవరంలో జరుగుతున్నాయని ,వాటిని విజయవంతం చేయాలని కోరుతూబుధవారం ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ బుగత శివ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే న్యాయవాదుల సమస్యలపై దేశవ్యాప్తంగా ఐలాజ్ పోరాటాలు చేస్తుందని, న్యాయవాదులపై దాడులకు వ్యతిరేకంగా ప్రొటెక్షన్ యాక్ట్ ని రూపొందించాలని, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని, 60 సంవత్సరాల పైబడిన న్యాయవాదులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 21తేది 22 తేదీలలో ఒడిస్సా రాష్ట్రం కటక్ లో రెండవ జాతీయ మహాసభలు, డిసెంబర్ 8న అన్నవరం శేషాద్రి సదన్ లో మొదటి రాష్ట్ర మహాసభలు ఐలా జ్ నిర్వహించుకుంటుందని, ఈ సభలను విజయవంతం చేయాలని న్యాయవాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలాజ్ కన్వీనర్ బుగత శివ, కన్వినింగ్ కమిటీ సభ్యులు అవసరాల దేవి ,ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు, సెక్రెటరీ బి. మధుబాబు,మాజీ ఉపాధ్యక్షురాలు ఆడారి సుగుణ ,సీనియర్ న్యాయవాదులు బండారు నరసింహారావు, పైలా సుభాష్ చంద్రబోస్, రామిశెట్టి సత్యనారాయణ, పైలా ప్రతాప్ ,కొల్లేపర సురేంద్ర, జోగ శివ ప్రసాద్, జి .కిషోర్ మరియు న్యాయవాద గుమస్తాలు బాబి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఫార్మసిస్ట్ ఏపీ అధ్యక్షులుగా ఆదిరెడ్డి, దివ్య

ప్రజాభూవి, అనపర్తి



ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా నల్లమిల్లి ఆదిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పిడకల లక్ష్మణ గాంధీ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా సత్తి దివ్య వరుసగా నాలుగవసారి, రాష్ట్ర కోశాధికారిగా డాక్టర్ నల్లమిల్లి అనిల్ కుమార్ రెడ్డి మొదటిసారి ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నల్లమిల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ ఈ నియామకాలు ఢిల్లీ నుండి జాతీయ జనరల్ సెక్రెటరీ భూపేంద్ర కుమార్, జాతీయ అధ్యక్షులు అభయ్ కుమార్ ప్రకటించారని తెలిపారు. జాతీయ ఫార్మసి రంగ అభివృద్ధికి, ఫార్మాసిస్టుల యొక్క సమస్యల పరిష్కారానికి గతంలో అధ్యక్షునిగా కృషి చేయడం జరిగిందని ఆదిరెడ్డి చెప్పారు. రానున్న రోజుల్లో కూడా ఫార్మా కంపెనీలో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి శేషారెడ్డి ఇంకా పలువురు ప్రముఖులు అభినందించారు.

## 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### 104 వైద్య సేవలను పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ ద్వారా వైద్య సేవలు అందించాలని విన్నపం.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాకినాడ జిల్లా వైద్య అధికారి,104 నోడల్ ఆఫీసర్ నరసింహ నాయక్ కి 104ఉద్యోగులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని కుటుంబ పోషణ భారమవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా ధనము వృధాకాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పియఫ్ తిరిగి చెల్లించాలన్నారు 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని, డియస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం త్రిమూర్తులు అధ్యక్షులు పి శ్రీకాంత్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వెంకట్రావు కోశాధికారి శ్రీను డివిజన్ లీడర్లు ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## కాకినాడ లయన్స్ క్లబ్ సహస్ర "చైల్డ్ హెల్త్ 2కే రన్/వాక్ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




భారత దేశంలో ప్రతీ ఏటా 50 వేలమందికి పైగా చిన్నారులు ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడుతున్నారని, చాలామందికి క్యాన్సర్ యొక్క తీవ్రత, సరైన అవగాహన లేకపోవడంతో ఎంతోమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. చిన్నారుల్లో క్యాన్సర్ పై అవగాహన కల్పించే లక్ష్యంతో కాకినాడ లయన్స్ క్లబ్ సహస్ర "చైల్డ్ హెల్త్ 2కే రన్ వాక్" పేరుతో నిర్వహించినున్న చైల్డ్ హుడ్ క్యాన్సర్ కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన గోడ పత్రికను బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ చిన్నారులు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 10న ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల మరియు క్యాన్సర్ పై అవగాహన పెంచేందుకు ఈ రకమైన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రజారోగ్యం మరియు శ్రేయస్సు కోసం ఇటువంటి కార్యక్రమాలు ఉపయుక్తమని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ లయన్స్ క్లబ్ సహస్ర తరపున కృషి చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ రేవంత్ కొప్పిశెట్టి, ట్రెజరర్ శ్రీకృష్ణ పురాణపండ, మణికంఠ, రేవంత్ రాజ్, లక్ష్మీ ప్రసన్న, మోనికా, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో క్లిష్టతర ఎముకల చికిత్సలు విజయవంతం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఎముకల వైద్య విభాగంలో రెండు క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు చేయటం జరిగింది. వివరాల్లోకి వెళితే గైగలపాడు గ్రామం, కాకినాడ మండలంకు చెందిన 42 సంవత్సరముల వయస్సు గల వాసంశెట్టి అప్పారావుకి 2 సంవత్సరముల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలు తొడ ఎముక మోకాలు దగ్గర భాగంలో పూర్తిగా నుజ్జు అయినది. దానికి అప్పుడు శస్త్రచికిత్స వేరే చోట చేయించు కోవడం జరిగినది. అప్పటి నుండి నడక విషయంలో ఇబ్బంది రీత్య కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రితో ఎముకల విభాగాధిపతి డా.విఠల్ ని కలవటం జరిగింది. దానికి విఠల్ వెంటనే స్పందించి క్లిష్టతరమైన శస్త్ర చికిత్సను హైబ్రిడ్ ఇలిజరీవ్ టెక్నిక్ ను డావణ్య- కుమారి జి.జి.హెచ్ సూపరింటెండెంట్ ప్రోత్సాహంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య బృందంలో డా. రాజు అయ్యంగార్, ప్రొఫెసర్ నిమ్స్ హైద్రాబాద్ సహకారంతో, ప్రొఫెసర్ హెచ్ ఓ.డి. డా. వీటల్, ప్రొఫెసర్ డా. పార్ధశారధి, ప్రొఫెసర్ డా. జి. ఎస్. ముఖర్జీ, అనస్థీషియ ప్రొఫెసర్ హెచ్ ఓ.డి.డా.. విష్ణువర్ధన్ , ఆర్థోపెడిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. కేతన్ కుమార్, డా. రామ్ కిషోర్,డా. నవ్య,డా. నిరూప మరియు నర్సింగ్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. ఇదే తరహా శస్త్రచికిత్సను 24 గంటల అర్థోపెడిక్ ఆపరేషన్ థియేటర్, ఇదే వైద్య బృందం మరొకరికి కూడా ఇదే రోజు సాయంత్రం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ వైద్య బృందానికి జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి ప్రత్యేక అభినందనలను తెలిపారు.

## గోకవరంలో గురుకుల పాఠశాలను సందర్శించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం పరిధిలో ఉన్న వీర లంకపల్లి గ్రామంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల పాఠశాలను ఈరోజు తుమ్మలపల్లి రమేష్ సందర్శించారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో ఉన్నటు వంటి సమస్యలను ఉపాధ్యాయులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గురుకులం లో ఉన్న సమస్యలను తుమ్మలపల్లి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. వారు మాట్లాడుతూ గురుకులం ఉన్న %=వా% ప్లాంట్ పనిచేయడం లేదు అని, అలాగే వాటర్ సరిపోవడం లేదు మరొక వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలనీ, అలాగే గురుకులం లో గతం లో కేర్ టేకర్ పోస్ట్ ఉండేది ఇప్పుడు కేర్ టేకర్ పోస్ట్ ఖాళీ అవ్వడం తో ఉపాధ్యాయుల మీద వత్తిడి పెరిగుతుంది అని, అలాగే డోర్మాంటరీ లో మరొక నాలుగు గదులు అవసరం అని, అలాగే విద్యార్థులు పడుకోవడానికి బెడ్స్ లేవు అని నేల మీద పడుకుంటున్నారు అని వారికీ బెడ్స్ ఏర్పాటు చేయాలనీ కోరారు.. తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అదేశాల మేరకు నియోజకవర్గం లో ఉన్న సాంఘిక సంక్షేమ పాఠశాలను సందర్శిస్తున్నాం అందులో భాగంగా ఈరోజు వీరలంక పల్లిలో ఉన్న గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా గురుకులంలో ఉన్న పలు సమస్యలను విద్యార్థులు మా దృష్టికి తీసుకువచ్చారు.అందులో ముఖ్యంగా ఆర్వో ప్లాంట్ రిపేర్ చేయడం, వాటర్ ట్యాంక్ వేరొకటి ఏర్పాటు చేయడం ఈ రెండిటినీ డీసీఓ గారి దృష్టికి తీసుకెళ్ళం వీలైనంత త్వరగా ఈ సమస్య పరిష్కారం అవుతుంది, కేర్ టేకర్ పోస్ట్ కోసం మరియు అదనపు గదులు నిర్మాణం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యలు కాబట్టి ఈ సమస్యలను పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోపదిలం మురళి కృష్ణ,గాజింగం నాని, ప్రగడ ప్రభ, గుళ్ళింకల నాని, నాగేశ్వరావు, నేతల నరేంద్ర, సుంకర శివ, కుప్పాల దేవి, లక్ష్మి మంగారావు, కుప్పాల పాండవులు, రామకృష్ణ, సుంకర రాజు, రాజనాల శ్రీను ఇతరులు పాల్గొన్నారు

## ప్రగతి కళాశాల లో మూడు రోజుల వర్క్ షాప్, హ్యాకథాన్ నిర్వహణ

ప్రజా భూమి గండేపల్లి




.గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం వారు తమ మొదటి సంవత్సర విద్యార్థిని,విద్యార్థులకు బ్రెయినోవిజన్ హైదరాబాద్ వారి సహకారంతో మూడు రోజులపాటు"బిల్డింగ్ డేటా డ్రివెన్ వెబ్సైట్స్ విత్ హెచ్ టిఎంఎల్, సిఎస్ఎస్, మరియు వర్డ్ ప్రెస్" అను అంశము పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ మరియు హ్యాకథాన్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం నారాయణ స్వామి, ఎక్స్పర్ట్ ట్రైనర్, బ్రెయినోవిజన్, హైదరాబాద్ వారు విచ్చేశారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియచేసారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమములో విద్యార్థులు వెబ్ అప్లికేషన్స్ నందు ఉండే వివిధ ప్రక్రియలను మరియు ప్రాజెక్ట్స్ చేయుటకు అనుసరించవలసిన ప్రణాళికలను నిశితముగా,అనుభవ పూర్వకముగా నేర్చుకున్నారని ఇటువంటి కార్యక్రమములు విద్యార్థులలో సాంకేతిక ప్రతిభను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు.అనంతరం ముఖ్య అతిథి ఎం నారాయణ స్వామి, ఎక్స్పర్ట్ ట్రైనర్, బ్రెయినోవిజన్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించు కోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు సాధించ డానికి ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమం లో డేటా సైన్స్ విభాగాధిపతి ఎంవి రాజేష్, కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం వి హరనాధబాబు,వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్,కె.సత్యనారాయణ, జి నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో మస్తర్ల లో అవినీతి ఆరోపణపై విచారణ

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో కూలి పనుల మస్తర్ల పై అవినీతి జరిగిందని ఆరోపణపై బుధవారం ఏపీడి భాను ప్రకాష్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామంలో సుమారు 22 మంది పేర్లపై పనులు చేయకపోయినా మస్తర్లు వేసారంటూ ఉప్పలపాడు గ్రామస్తులు కాకినాడ జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు పై వారి ఆదేశాల మేరకు బుధవారం విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విచారించిన అనంతరం నివేదికను ఉన్నత అధికారులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి పైన ఆరోపించే వారితో స్టేట్మెంట్ తీసుకోవడం జరుగుతుందని చెప్పడంతో,గ్రామస్తులు ముందుగా మేము సంతకాలు చేయమని మీరే ప్రజలని అడిగి తెలుసుకోవాలనీ, లేనట్లయితే విచారణ చేపట్టొద్దని వాగ్వాదానికి దిగడంతో ఏపిడి భాను ప్రకాష్ విడివిడిగా ఒక్కొక్కరిని పిలిచి వారి స్టేట్మెంట్ రికార్డ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గంగాభవాని, పంచాయతీ కార్యదర్శి తరంగిణి, ఈసీ రమేష్, జనసేన నాయకులు మేడిబోయిన శ్రీను, సత్తి సోమరాజు, అంకం ఓంకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో జగ్గంపేట భాష్యం విద్యార్థుల హవా

ప్రజా భూమి జగ్గంపేట




భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో నవంబర్ 4, 6 వ తేదీల్లో పిఠాపురంలో ఆర్ఆర్బి హెచ్ఆర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన భాష్యం ప్రీమియర్ లీగ్ జోనల్ లెవెల్ క్రికెట్ పోటీల్లో జగ్గంపేట భాష్యం విద్యార్థులు జూనియర్స్ విభాగంలో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ జోన్ లెవెల్లో కాకినాడ మరియు అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుండి 10 బ్రాంచ్ లు పాల్గొనగా జూనియర్స్ విభాగంలో జగ్గంపేట విద్యార్థులు విజేతలుగా నిలిచారన్నారు. అదేవిధంగా సీనియర్స్ విభాగంలో మూడవ స్థానంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజులు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి క్రికెట్ ను కూడా భాష్యం క్రీడా విభాగంలో చేర్చామని ఇప్పుడు జోన్లో గెలుపొందిన టీం జనవరి నెలలో గుంటూరు వేదికగా జరిగే భాష్యం రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు జోనల్ ఇంచార్జ్ గోవిందరాజులు చేతుల మీదగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ బహుమతి ప్రధానం చేశారు.

# కుటుంబం వెలివేత పై గ్రామ సభ నిర్వహించిన పోలీస్, రెవిన్యూ సిబ్బంది



ప్రజాభూమి, టి.నరసాపురం.
మండలంలో ని తెడ్లం గ్రామంలో నాలుగు కుటుంబాలని సంఘీక బహిష్కరణ చేసిన గ్రామ పెద్దలు అనే సమాచారం మేరకు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు యొక్క ఆదేశాలపై బుధవారం జీలుగుమిల్లి సీఐబి. వెంకటేశ్వరరావు టి.నరసాపురం ఎస్సై ఎమ్. జయ బాబు మరియు రెవెన్యూ అధికారులతో కలిసి గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసి కుటుంబ వెలివేత విషయానికి గల కారణాలను గురించి విచారణ చేసినారు. ప్రజలు అందరూ కూడా గ్రామంలో కలిసిమెలిసి సోదర భావంతో ఉండాలని ఏదైనా సమస్య ఉన్న యెడల పోలీసు మరియు రెవెన్యూ వారికి తెలియజేస్తే సదరు విషయంపై విచారణ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రశాంతమైనటువంటి వాతావరణంలో కలిసిమెలిసి జీవించాలని గ్రామ పెద్దలకు, ప్రజలకు సూచనలు చేశారు . సంతృప్తి చెందిన గ్రామస్తులు అందరం కలిసి ఉంటామని తెలియ చేసినారు.

## జనవాణి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వినతుల వెల్లువ.



ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు
జనసేన కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో బుధవారం ఉదయం నుండి ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన జనసేన పార్టీ పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు వినతుల అందించిన వారి సమస్యను సంబంధిత అధికారులకు ఆదేశించి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. బాధితులు తెలిపిన సమస్యలు నమోదు చేసి, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, లీగల్ సెల్ సభ్యులు,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కె.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఉపన్యాసం



ప్రజాభూమి, కామవరపుకోట
స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో " "గెస్ట్ లెక్చర్" కార్య క్రమం నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి అధ్యక్షత వహిం చిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ పోటీ పరీక్షలలో విద్యార్థులకు చారిత్రక అంశాలపై అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బుట్టాయిగూడెం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు వి శ్రీనివాస్ "సింధూ నాగరికత" యొక్క విశిష్టత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులందరూ కలిసి అధ్యాపకుడు వి శ్రీనివాస్‌ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ.క్యూ.ఎ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, చరిత్ర అధ్యాపకుడు పి ఏడుకొండలు, ఇతర అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, ఎం విజయ కృష్ణ, ఉమ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ వెలుగు వివోఏల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాభూమి, జీలుగుమిల్లి
జీలుగుమిల్లి మండలంలో వెలుగు వివో ఏల సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రం వద్ద మూడు రోజులు పాటు వెలుగు ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివో ఎలా సిఐటియు అనుబంధ సంఘం మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు తెలిపారు . వెలుగు ఏపిఎం కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివో ఏల పై జరుగుతున్న ఉన్న వేధింపులు, ఉద్యోగ భద్రత , ఐదు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పురవీధులు వెంట నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. నాగేశ్వరరావు, జి. వెలువాలమ్మ, డి .రత్నకుమారి,టి. దుర్గ భవాని, వై .వీరలక్ష్మి, బుర్ర నాగ ఝాన్సీ, జి. శ్యామల కుమారి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వినతిపత్రం అందజేశారు.

## ఇండేన్ గ్యాస్ ఇ-కె వై సి ఉచితముగా చేయబడును



ప్రజాభూమి, వి.ఆర్.పురం
సబ్-కలెక్టర్ %ఐ% ప్రాజెక్ట్ అధికారి చింతూరు వారి ఆదేశములు మేరకు వి.ఆర్. పురం మండలం లోని ప్రజలకూ తెలియజుయునది ఏమనగా ది.06.11.2024 నుండి వి.ఆర్. పురం తహసిల్దార్ వారి కార్యాలయము నందు ఇండేన్ గ్యాస్ లబ్ధిదారుల ఉచితముగా చేయబడును (జి.సి.సి. ఎర్రంపేట వారిచే ఇచ్చినటువంటి గ్యాస్ లబ్ధిదారులకు ఇ-కె వై సి చేయబడును) అని స్థానిక తహశీల్దార్ సరస్వతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వి.ఆర్.పురం మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశంని సద్వినియోగం చేసుకోవలని ఆమె కోరారు. సదరు విషయమై వి.ఆర్.పురం మండలంలోని గ్రామ పంచాయితీ కార్యదరులను, గ్రామ రెవెన్యూ అధికారులను, సచివాలయ సిబ్బందికి, మీ గ్రామల్లోన్ని లబ్ధిదారులకు తెలియజేయవసినదిగా ఆదేశాలు జారీ చేయడమైనదని, ప్రజాప్రతినిదులకు, పార్టీ పెద్దలకు సదరు విషయమును పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# గ్రామాలలో యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్లు ఏర్పాటు

## స్వర్ణ వారి గూడెం పంచాయతీకి 30 లక్షలు మంజూరు పి ఆర్.ఏ.ఈ రామానుజన్

ప్రజాభూమి, జీలుగుమిల్లి
పంచాయతీలే దేశానికి పట్టుకొమ్మలని నమ్మిన సిద్ధాంతాన్ని పూణుకు పుచ్చుకున్న పంచాయతీరాజ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ తక్షణమే జిల్లాలకు రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ రాజ్ కు కోట్లాది రూపాయలు నిధులు కేటాయించడం జరిగింది. ఏలూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు నిధులు కేటాయించడమే కాకుండా పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో 30 లక్షల రూపాయలతో నిధులు కేటాయించడమే కాకుండా పది పనులు గాను 30 లక్షల రూపాయలు ఏర్పాటు చేశారు. ఈ నిధులను నామినేటెడ్ పద్ధతులతో ప్రతి గ్రామంలోనూ వీధిలోను ఇళ్ల వద్ద సిసి రోడ్లకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. ప్రభుత్వం ఏర్పడి వందరోజుల లోపలే గ్రామాలలో సిమెంట్ రోడ్లు పోయడంతో గ్రామ ప్రజలు హర్షాతిరేఖలు వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో గతంలో పోసిన రోడ్లే తప్ప ఇటీవల గ్రామాలలో ఏ రోడ్డు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. రోడ్లలో నడవాలంటేనే ప్రాణం నెత్తిన పెట్టుకొని నడిచే



పరిస్థితి నేపథ్యంలో సీసీ రోడ్లు యుద్ధ ప్రాతిపదికన చేయడంతో గ్రామస్తులు ముక్తకంఠంతో హర్షాం వ్యక్తం చేస్తున్నారు. స్వర్ణ వారి గూడెం పంచాయతీలోని స్వర్ణ వారిని గూడెంలో వీరభద్ర షాపు నుండి 9 ఏళ్ల సుబ్బారావు ఇంటి వద్ద వరకు 96 మీటర్లు వాసిరెడ్డి వీరభద్రం నుండి బిరుదు గడ్డ వెంకట నరసింహారావు ఇంటి వద్దకు 42 మీటర్లు వీరభద్ర టేకు చెట్టు నుండి దారా చంద్రశేఖర రావు ఇంటి వరకు 42 మీటర్లు పెన్నేటి మల్ల ఇంటి వద్ద నుండి తడికి మల్ల వీరబాబు ఇంటి వరకు నూట కిలోమీటర్లు పాత ఆర్చికే నుండి కాటు నాగరాజు ఇంటి వరకు 90 మీటర్లు ఇంటర్నల 60 మీటర్లు పనులు ప్రారంభించారు ప్రారంభించడమే కాకుండా మీటలు సిసి రోడ్లు కూడా యుద్ధ ప్రాతిపదికన పోస్తున్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు రామానుజు పర్యవేక్షణలో సచివాల ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు. పాముల వారి గూడెం గ్రామంలో నోపా చిలకమ్మా ఇంటి వద్ద నుండి కాడలి నరసింహామూర్తి ఇంటి వరకు 86 మీటర్లు నోపా వెంకటేశ్వర్ రావు ఇంటివద్ద నుండి గుజ్జు ప్రసాదింటి వరకు 30 మీటర్లు పోనే ముత్యాలరావు ఖాళీ స్థలంలో 37 మీటర్లు తెల్లం సరోజిని ఇంటి నుండి సీసీ రోడ్డు వరకు 20 మీటర్లు సోయం మల్లేశ్వరావు ఇంటి నుండి ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ వరకు 50 మీటర్లు తో ప్రతిపాదనలు తయారు చేసి పనులు చేపట్టారు. పాములవరం గూడెం గ్రామానికి 10 లక్షల 25 వేల రూపాయలు నిధులతో పనులు చేపడుతున్నారు. స్వర్ణ వారి గూడెం పంచాయతీలో 19.75 లక్షల రూపాయలతో పనులు శర వేగంగా జరుగుతున్నాయి. ఏది ఏమైనా గ్రామాలలో రోడ్లు మొఖం చూసి ఎన్నాళ్ళో అయిందని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో ఈ రోడ్లు చూసి ముచ్చట పడుతున్నారు. ఒక పక్కన వర్షం మరో పక్కన రోడ్లు వేయడంతో చక్కని వాతావరణంలో సిసి రోడ్లు శ్రీకారం చుట్టినట్లయి .ఈ వేసే రోడ్లు నాణ్యతతో కూడుకున్న రోడ్లు వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్ని ఉచిత లు ఇచ్చిన ప్రభుత్వం కనీస వసతులైన రోడ్లు డ్రైనేజీలపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఈ రెండు ఉంటేనే గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలుగా ఉంటాయి.

# ఏలూరు జిల్లాలో రైల్వే శాఖ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధికి సహకరించండి

**భద్రాచలం కొవ్వూరు లైనుకు డిపిఆర్ తయారు చేయండి**

**రైల్వే మంత్రిత్వ శాఖ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు
ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఏలూరు జిల్లాలో రైల్వే శాఖ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని రైల్ భవన్లో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఏలూరు జిల్లాలో రైల్వే శాఖ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సత్తుపల్లి మీదుగా భద్రాచలం - కొవ్వూరు బ్రాడ్ గేజ్ లైన్‌కు నూతన డి పి ఆర్ తయారుచేసి త్వరగా పూర్తి చేయాలని తాను జూన్ 21న లేఖలో పేర్కొన్న విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. ఈ రైల్వే లైన్ కనెక్టివిటీ వల్ల విశాఖపట్నం -హైదరాబాద్‌ల మధ్య 150 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఎంపీ ఆయనకు వివరించారు. ఈ రైల్వే లైన్ వల్ల నాలుగు ఎస్సి, మూడు ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గాలకు






ప్రయోజనం చేకూరుతుందని ఎంపీ తెలిపారు. గుడివాడ జంక్షన్, నూజివీడు, మధిర, విస్సన్నపేట మీదుగా కొత్త రైలు మార్గాన్ని రాబోయే సాధారణ బడ్జెట్ - 2025లో మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు ప్రయాణించడానికి ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును నూజివీడు స్టేషన్లో ఆపాలని కోరారు. భీమడోలు స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాప్ లేకపోవడంతో ద్వారక తిరుమల వెళ్లే యాత్రికులు, ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, భీమడోలు స్టేషన్‌లో జన్మభూమి (12806/05), రత్నాచల్ (12718/17), గౌతమి (12738/37), షిర్డీ(17206/05) వంటి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేసి స్టాప్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పల్లెవాడ రైల్వే స్టేషన్‌లో 17269/70, 17281/82 నంబర్ గల రైళ్లకు గతంలో ఉన్న హాల్ట్ ను పునరుద్ధరించాలని విన్నవించారు. నూజివీడు రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం, ప్యాసింజర్ వెయిటింగ్ రూమ్, జనరల్ వెయిటింగ్ హాల్, డిప్యూటీ ఎస్ఎస్ గది, వెయిటింగ్ లాంజ్, ప్యాసింజర్ షెడ్‌లు, అప్రోచ్ రోడ్, లిఫ్టులు, కూర్చునే బెంచీలు, 24 గంటల టికెట్ కౌంటర్ ఏర్పాటు వంటి సమస్యలు పరిశీలించాలని కోరారు.

# జి వో నెంబర్ 68 ని పటిష్టంగా అమలు చెయ్యాలి




ప్రజా భూమి, బుట్టాయగూడెం
జీవో నెంబర్ 68 ను పటిష్టంగా అమలు చేయాలని, షెడ్యూల్ ప్రాంత ఆరోగ్య శాఖలో పదోన్నతులు స్థానిక ఆదివాసి ఉద్యోగులకే ఇవ్వాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆదివాసి జేఏసీ ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేశాయి. ఇన్చార్జి ప్రాజెక్ట్ అధికారిని ఆదివాసి జేఏసీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు వీడియో కాన్ఫరెన్స్ లో షెడ్యూల్ ప్రాంత అధికారులకు ఏజెన్సీ జీవోలు, చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి, ఆదివాసి సంఘాల ప్రతినిధులతో ఆదివాసి సమస్యల పరిష్కారం కొరకు చర్చించాలని కోరారు. కోట రామచంద్రపురం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ కు వినతి పత్రం అందించారు. అనంతరం కాకి మధు మీడియాతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు జీవో నెంబర్ త్రీ ని మాత్రమే కొట్టేసిందని ఏజెన్సీలో ఇంకా 28 జీవోలు ఉన్నాయని వాటి రక్షణ కొరకు షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయవలసిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ నిరుద్యోగుల కోసం ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈనెల 16వ తేదీ శనివారం బుట్టాయిగూడెం లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసరావుమాట్లాడుతూ జి వో నెంబర్68 అమలు లోనే ఉందని, జీవో నెంబర్ 3 ని బూచిగా చూపించి ఏజెన్సీలోని అన్ని రకాల ఉద్యోగాలను ఇతరులతో భర్తీ చేయాలని చూడటం సరైనది కాదని అన్నారు. జీవో నెంబర్ 57 ద్వారా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి షెడ్యూల్ ప్రాంతంలో అన్ని రకాల నాన్ గెజిటెడ్ ఉద్యోగాల నియామకం చేసే అధికారం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు, బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు రవ్వా బసవరాజు, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పూనెం వెంకటేశ్వరరావు, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సున్నం శ్రీరాములు, ఉపాధ్యక్షులు తెల్లం పోసమ్మ, ప్రధాన కార్యదర్శి వెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కోటం సువర్ణ, ఆదివాసీ యువజన సంఘం నాయకులు సోదెం నవీన్ కుమార్, ఆదివాసి కొండరెడ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పట్ల రమేష్ రెడ్డి, ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోటం లక్ష్మణరావు, ఆదివాసీ నాయకులు కత్తుల లచ్చిరెడ్డి, కోపల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శెలపాక హత్యా ముద్దాయిలు అరెస్టు!

**ఆయుధాలు స్వాధీనం రిమాండ్ కు తరలింపు.**

ప్రజా భూమి, రామచంద్రపురం
శెలపాకలో జరిగిన మూడు హత్యలకు కారకులైన ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు రిమాండ్ కు తరలించారు. ఈమేరకు బుధవారం కాకినాడ డిఎస్పీ రఘువీర్ విష్ణు విలేకరుల సమావేశంలో హత్యకు గలపలు వివరాలు వెల్లడించారు. గతనెల 31వ తేది దీపావళి రోజు రాత్రి కాజులూరు మండలం శెలపాక గ్రామంలో చినహరిజనపేట నందు బత్తుల చిన్నయ్యకు అదే గ్రామానికి చెందిన పొట్లకాయల నాగేశ్వరరావు కుటుంబానికి ఉన్న మనస్పర్థల కారణముగా బత్తుల చిన్నయ్య ను అతని కుమారుడు బత్తుల రమేష్ తోపాటు తమ్ముడు బత్తుల రాజు ను పొట్లకాయల నాగేశ్వరరావు, అతని భార్య బేబీ, కుమారులు సుబ్రహ్మణ్యం, దొరబాబు, వినోద్ లు కలిసి ఇనుపరాడ్డు, మంచం పట్టి, కర్రలతో దాడి చేసి అతి కిరాతకముగా హత్య చేస్తారన్నారు .అలాగే బత్తుల శ్రీనునుని గాయపరచచరని తెలిపారు . దీంతో కేసులో గొల్లపాలెం పోలీస్టేషన్లో క్రైమ్ నెంబర్ 180/2024 యు/ఎస్ 189(1),191 (3), 238(బి), 103(2) ఆర్/డబ్ల్యూ 190 %దీమీ%బిఎన్ఎస్ - 2023 గా పలు సెక్షన్ల క్రింద నమోదు చేసి ముద్దాయిలైన పొట్లకాయల నాగేశ్వరరావు,(56) పొట్లకాయల బేబీ, (49) వీరి కుమారులు సుబ్రహ్మణ్యం,( 32) దొరబాబు, (29)వినోద్ (26) లను ది. 5 వ తేది మంగళవారం సాయంత్రం అరెస్ట్ చేసి హత్యలకు ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసిన ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపినట్లు వెల్లడించారు. ఈసమావేశంలో కాకినాడ రూరల్ సీఐ కృష్ణ చైతన్య, గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హామీని అమలు చేయాలి...

ప్రజాభూమి, బుట్టాయగూడెం
అరకు ఎన్నికల సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన ఎన్నికల హామీని అమలు చేయాలనీ ఆదివాసీ ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. స్థానిక రామ నర్సయ్య భవనంలో బుధవారం ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కారం భాస్కర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసీ,ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక ఆదివాసీలకు నూరుశాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్ సి లో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం మెగా డిఎస్సి నోటిఫికేషన్తో పాటు ఆదివాసీ స్పెషల్ డిఎస్ సి నోటిఫికేషన్ ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్ పోస్టుల భర్తీకి పునః పరిశీలించాలన్నారు. జి ఓ నెంబర్ 3తో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి కల్పిన,భద్రతా, భరోసా కల్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్నా ఆదివాసీల ఉద్యోగ నియామకాల్లో గిరిజన సలహా మండలి (టి ఏ సి )సమావేశం, తీర్మానం తీసుకోకుండా వ్యవహరించడం ప్రభుత్వ తీరు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తక్షణమే ఏజెన్సీ ప్రత్యేక డి ఎస్ సి ని ప్రభుత్వం ప్రకటించి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. నవంబర్ 11నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక డి ఎస్ సి, జి ఓ నెంబర్ 3 చట్టభద్దత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఆదివాసీ ప్రజా సంఘాలతో దశల వారీగా ఉద్యమం




చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దర్శుల రమేష్, ఏ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు కారం రాఘవ,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు నాగేశ్వరావు, పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సరియం రామ్మోహన్, మాతృభాషా విద్యావాలంటీర్ సంఘం జిల్లా అధ్యక్షులు కుంజా నవీన్, కార్యదర్శి కురసం పృథ్వి రాజు,పి డి ఎస్ యు రాష్ట్రఅధ్యక్షుడు ఈ. భూషణం ,పి వై ఎల్ డివిజన్ సహాయ కార్యదర్శి టి. బాబురావు, కట్టం నాగేశ్వరావు, మాతృ బాషా వాలంటీర్ కె కిరణ్, పి డి ఎస్ యు జిల్లా నాయకుడు ఎన్. మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితునికి చేయూత

## - రైస్, నగదు అందజేసిన నవాబ్ జానీ

ప్రజా భూమి కోటనందూరు



కోటనందూరు మండలం తిమ్మరాజుపేట గ్రామంలో గ్యాస్ సిలెండర్ పేలి సంబవించిన అగ్ని ప్రమాదంలో తాటాకు ఇళ్లు ఆహుతయింది. కాపారపు అప్పన్నబాబు అనే బాధిత కుటుంబం కట్టు బట్టలతో రోడ్డున పడింది. సర్టిఫికేట్లుముఖ్యమైన డాక్యుమెంట్స్ బూడిద అయ్యాయి. టీడీపీ నేత షేక్ నవాబ్ జానీ, బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25కిలోల బియ్యం,5వేలు నగదు అందజేశారు.వీఆర్వో సూరిబాబు ప్రభుత్వ తరుపున 20కిలోల రైస్ 2వేలు సొంతంగా సాయం అందజేసారు.ఈకార్యక్రమంలో పక్కుర్తి అప్పలరాజు,బర్ల వెంకి నాయుడు,పంపనబోయిన మురళి,బర్ల విష్ణు గంగరాజు , నర్సింహమూర్తి,కళ్యాణం, అర్జునుడు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముగిసిన భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో గత రెండు రోజులుగా పిఠాపురం భాష్యం పాఠశాల ఆధ్వర్యంలో ఆర్ఆర్ బి హెచ్ ఆర్ క్రీడా ప్రాంగణం వేదికగా జరుగుతున్న భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట వేడుక ఘనంగా ముగిసింది.కాకినాడ మరియు అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుండి పది భాష్యం బ్రాంచ్ లో పాల్గొన్న ఈ క్రికెట్ మ్యాచ్లలో సీనియర్స్ విభాగంలో కాకినాడ శశికాంత్ నగర్ బ్రాంచ్ ప్రథమ స్థానంలో నిలిచారు రామచంద్రపురం బ్రాంచ్ రన్నర్స్ గా నిలిచారు.జూనియర్స్ విభాగంలో జగ్గంపేట బ్రాంచ్ విన్నర్ గా తుని బ్రాంచ్ రన్నర్ గా నిలిచింది.ఈ సందర్భంగా భాష్యం జోనలించార్జ్ వి.గోవిందరాజు నుండి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి క్రికెట్ ను కూడా భాష్యం క్రీడా విభాగంలో చేర్చామని ఇప్పుడు జోన్లో గెలుపొందిన టీం జనవరి మాసంలో గుంటూరు వేదికగా భాష్యం రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు మెమొంటో అందజేశారు పాఠశాల ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు మాట్లాడుతూ క్రికెట్ పోటీలకు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మరియు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సత్యనారాయణ భాస్కర్ శ్రీనివాస గుప్తా, దివాకర్, సూర్యారావు,అనురాధ పాల్గొన్నారు.

# శ్రీ సకీలేశ్వర ఆలయం పునః నిర్మాణం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో పురాతనమైన విశిష్టమైన బ్రహ్మసూత్ర శివలింగం గల పశ్చిమోజాత ఆలయం అయిన శ్రీ సకీలేశ్వర ఆలయం జీర్ణోదారణ పరిస్థితులలో ఉన్నందున ఆలయభక్తులు ఆలయంను పునరుద్దరణ చేయాలనే సంకల్పంతో పెద్దల సహకారంతో 22 లక్షల రూపాయలు సిజిఎఫ్ నిధుల నిమిత్తం సమీకరించి ఆలయ బ్యాంక్ ఖాతాలో వేసి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి 1 కోటి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగింది.ఆలయ నిర్మాణ నిమిత్తం స్థపతి ప్లాన్లు తయారుచేయడం జరిగింది.మిగిలిన పనులు త్వరితగతిన జరిగేలా సహకారం అందించమని పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ కొత్త నాగేశ్వరరావు, వేంకన్నబాబు, రాజుకుమారు,భక్తుల తరుపున కల్సి వినవించడం జరిగింది అని తెలిపారు.

# ఆంధ్రా శబరిమలై లో అయ్యప్ప స్వామికి అభిషేకాలు

ప్రజాభూమి శంఖవరం :



శంఖవరం మండలంలోని సిద్దివారిపాలెం గ్రామంలో గల ఆంధ్రాశబరిమలై లో అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన బుధవారం కావడంతో ఆలయ చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి అయ్యప్ప స్వామి మూలవిరాట్ కు అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు జరిపారు. కార్తీక మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఇక్కడ కి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అన్న ప్రసాదాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని భక్తులు ఎవరు ఆకలితో ఉండకూడదని సమయాభావంతో పని లేకుండా వచ్చిన ప్రతిభక్తులకి అన్న ప్రసాదాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నప్రసాదాన్ని అందించే వారికి అన్నపూర్ణాదేవి అనుగ్రహం ఉంటుందని అన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు వేగవంతం!

## వెలుగుబంటి శ్రీనివాసుని పరామర్శించిన డాక్టర్ చప్పిడి

ప్రజాభూమి, రామచంద్రపురం.



ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో ఆఖరి రోజు కావడంతో నమోదు ప్రక్రియ వేగవంతం చెసి పూర్తిచేసారు.అనంతరంకాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం అరట్లకట్ట గ్రామంలో నాయకులు వెలుగుబంటి శ్రీనివాస్ ఆరోగ్య యోగక్షేమలు తెలుసుకున్నారు.ఈసందర్బంగా తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహ కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటు నమోదు సుమారు 15 రోజులు రోజులు పెంచడం జరుగుతుందని ఈసంధర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు .2021 అక్టోబర్ ముందు డిగ్రీ చదివిన తమ ఓటును నమోదు చేసుకోవాలని డాక్టర్ చప్పిడి కోరారు. కోరిపల్లి ,బావవరం ,గోడ్డేటిపాలెం,అరట్లకట్ల,కరప , తదితర గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియ కొనసాగింది. కార్యక్రమంలో కడప తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు ( వెంకన్న) జనసేన నాయకులు సతీష్ ముత్యాలరావు తెలుగుదేశం నాయకులు బెంజిమెన్ రాజు వెంకటలక్ష్మి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాద గేయ క్షేత్రంలో కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆడ అఘోరి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం







కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో శ్రీ ఉమా కుక్కుటేశ్వర రాజరాజేశ్వరి సమీప వారు పదో శక్తిపీఠంగా పిలువబడుతున్న పురోహితిగా దేవి వారిలా దత్తాత్రేయ స్వామివారిను కార్తీక మాసం సందర్భంగా బుధవారం పిఠాపురంలో పాద గయక్షేత్రంలో ప్రత్యేకంగా మొదటి కాశీ గా పిలవబడుతున్నఆ పరమేశ్వరుని దర్శించుకున్న ఆఘోరీపాతగయ క్షేత్రానికి ఈమధ్య తెలం గాణలో సోషల్ మీడియాలో హల్ చల్ చేసిన ఆ అఘోరి యూట్యూబ్లో వైరల్ గా మారిన ఆడ అఘోరి బుధవారం శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దర్శనానికి వచ్చి దర్శించుకుని వెళ్లడం జరిగింది .ఈ అ గోరి బాగా పాపులర్ అవడంతో ఆమె చుట్టూ జనాలు చేరి సెల్ఫీలు ఫోటోలు తీసుకున్నారు.

# ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాల్గొన్నకాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



అమెరికా లో న్యూయార్క్ నందు జరుగుతున్న 79వ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన యువ ఎంపీలను సమితి ప్రతినిధులు ఆహ్వానిస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జరగనున్న 79వ సమావేశాలకు భారతదేశం నుండి 9 మంది ఎంపీలను ఆహ్వానించగా, అందులో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు అవకాశం దక్కింది, అలాగే ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన మొట్టమొదటి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. గడిచిన ఎన్నికల్లో కాకినాడ నుండి భారీ మెజారిటీతో ఎన్నికైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దక్షిణ భారతదేశం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలలో పిన్న వయస్కుడు. ప్రతిష్టాత్మక ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనడం గర్వంగా ఉందని, సమావేశాల్లో పాల్గొంటున్న మేధావుల సూచనలు, సలహాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రాజకీయంగా అన్ని విధాల ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# వివిధ రెవిన్యూ అంశాలపై ప్రగతి కనబరిచేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



నిర్దేశించిన లక్ష్యలకు అనుగుణంగా వివిధ రెవిన్యూ అంశాలపై ప్రగతి కనబరిచేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ భావన ఇతర అధికారులతో కలిసి.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి తిసుకున్న చర్యలు, నగర వనం, స్మశాన వాటికలు డంపింగ్ యార్డ్స్, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులు, ఉపాధ్యాయ, పట్ట భద్రులు ఎమ్మెల్సీ, సాగు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. క్షేత్రస్థాయి అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. జిల్లాలో త్వరలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలు, ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటర్ల నమోదు, జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల కోడ్ అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో రెవెన్యూ విషయాలపై అందిన అర్జీలపై శ్రద్ధ వహించి అర్జీదారులకు శాశ్వత పరిష్కారం అందించాలన్నారు. నగర వనం, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు ఏర్పాటుకు ప్రభుత్వ భూముల గుర్తింపు, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి కనబరచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన దీపం–2 పథకం అర్హతలపై లబ్ధిదారుల విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీమణి, ఎన్‌ఎచ్ఏఐ పీడీ బెనర్జీ, ఏపీఐఐసీ జెడ్ఎం ఏ.రమణారెడ్డి, రోడ్డు భవనాలు, ఇరిగేషన్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా క్షేమంగా ఉండాలన్నదే ఏలేశ్వరం మండల ఫాస్టస్ ఫెలోషిప్ లక్ష్యం

## మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఆనంద్ పాల్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



దేశంలో ప్రజలంతా క్షేమంగా ఉండాలని కోరుకుంటూ ప్రభువైన ఏసుక్రీస్తు సన్నిధానంలో ఏలేశ్వరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ లో ఉన్న ఫాదర్స్ అంతా ప్రార్ధన చేస్తూ ఉండేందుకే లక్ష్యంగా ఈ పాస్టర్ ఫెలోషిప్ యూనియన్ ని ఏర్పాటు చేయడం జరిగిందని ఏలేశ్వరం ఫాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షులు ఆనంద్ పాల్ రెడ్డి బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు విల్సన్ బాబు మాట్లాడుతూ మండలంలోని పాస్టర్స్ ఐక్యమత్యంగా ఉంటూ దేశంలోనే ప్రజల సంక్షేమం కోరుకుంటూ దేవుని సన్నిధిలో ప్రార్థిస్తున్నామన్నారు. అంతేకాక దేశవ్యాప్తంగా ఉన్న పాస్టర్ సంక్షేమం కోసం మండలంలోని పాస్టర్స్ క్షమాభివృద్ధి కోసం తామంతా ముందుంటామని తెలిపారు. గతంలో పాస్టర్స్ ఫెల్లోషిప్ అధ్యక్షులుగా పనిచేసిన ఎస్ ఎలిజా మాట్లాడుతూ క్రైస్తవులందరూ ఐక్యంగా జీవించాలని వారి క్షేమాభివృద్ధి కోసం తామంతా దేవుని యందు ప్రార్ధనతో గడుపుతామన్నారు. నూతన ఉపాధ్యక్షులు పాల్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలంతా నిజమైన దేవుని తెలుసుకొని ఆయన మార్గంలో నడవాలని విజ్ఞప్తి చేశారు. కార్యదర్శి ఎస్ ప్రభుదాస్ జాయింట్ సెక్రెటరీ ఎం ప్రసాద్ మాస్టర్ ట్రెజరర్ వి శామ్యూల్ జాయింట్ సెక్రెటరీ నెల్సన్ సునీత పాల్ జి రాజు పి రమేష్ లు మాట్లాడుతూ క్రైస్తవ జీవితం ఎంతో శ్రేష్టమైనదని ప్రభువు నందు నిలకడగా ఉండే వారికి పరలోకంలో దేవుని దగ్గర స్థానం పొందుతారు అన్నారు. ప్రతి ఆత్మ రక్షించేందుకు ఏలేశ్వరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్స్ అంతా ఐక్యమత్యంగా దేశ ప్రజల కోసం రాష్ట్ర ప్రజల కోసం జిల్లా ప్రజల కోసం మండల ప్రజల కోసం గ్రామాలలో ఉన్న ప్రజల కోసం ప్రతినిత్యం ప్రభు సన్నిధిలో ప్రార్థనలు చేస్తూ వారి క్షేమాభివృద్ధి కొరకు కృషి చేస్తామని ఇదే తమ ఫెలోషిప్ యొక్క ముఖ్య లక్ష్యం అని వారి పేర్కొన్నారు. క్రైస్తవత్వం ఒక మతం కాదని నిజ దేవుడైన యెహోవా మార్గమని వారు ఈ సందర్భంగా వెల్లడించారు.

# ముదునూరిని కలిసిన ప్రత్తిపాడు మండల పలువురు ఎంపీటీసీలు




## మురళీ కృష్ణంరాజుని సన్మానించిన వైస్సార్సీపీ శ్రేణులు

ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజుని ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో చిన శంకర్లపూడి సర్పంచ్ ఏపూరి రామారావు, ఎంపీటీసీ పిల్లా చిన్నా, చిన్న ఏలూరు ఎంపీటీసీ దాడిశెట్టి చక్రధర్,టి రాయవరం ఎంపీటీసీ తటవర్తి రామన్న దొర ధర్మవరం ఎంపీటీసీ నానిపల్లి చంటి ఆధ్వర్యంలో పలువురు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా మురళీ కృష్ణంరాజుని వైస్సార్సీపీ శ్రేణులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా వైస్సార్సీపీ నాయకులతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై ముదునూరి చర్చించారు.ఈ కార్యక్రమంలో జువ్వల బాబు,మరియు మాజీ ఎంపీటీసీలు,వార్డ్ సభ్యులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రా భద్రాద్రి ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన వారిని సన్మానించిన కమిటీ సభ్యులు

ప్రజా భూమి ప్రత్తిపాడు




కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై నూతనంగా నిర్మితమవుతున్న ఆంధ్రా భద్రాద్రి నూతన ఆలయ నిర్మాణానికి ప్రత్తిపాడు గ్రామానికి చెందిన చెలంకూరి రాజబాబు దంపతుల ఆధ్వర్యంలో వారి బంధువులు కీర్తి శేషులు నల్లం వెంకట రత్నం భార్య నల్లం సావిత్రి,వారి కుమారులు ఉదయ భాస్కర్,చంద్రశేఖర్,వీర వెంకట సత్యనారాయణలు కలిపి లక్ష రూపాయల నగదును విరాళంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకి అందచేశారు.అలాగే ప్రత్తిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ ఫైనాన్స్ వ్యాపారి యాళ్ళ గంగబాబు దంపతులు ప్రధాన ఆలయంలో లక్ష్మి దేవి విగ్రహ నిర్మాణం నిమిత్తం ఒక లక్ష యాభై వేల రూపాయలు విరాళంగా ప్రకటించారు.విరాళాలు ఇచ్చిన వారిని కుటుంబ సమేతంగా ఆలయ కమిటీ సభ్యుడు, ప్రముఖ పురోహితులైన తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో వేద మంత్రోచ్ఛరణతో శాలువాలు కప్పి సన్మానం చేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చాట్ల పుష్పారెడ్డి,రెడ్నం రాజా,పత్రి రమణ,గోగుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నీరుకొండ సత్యనారాయణన్ని నియమించిన ఏపీసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికిమాజీ కేంద్ర మంత్రి మల్లిపూడి మంగపతి పల్లం రాజు కి, నీరుకొండ సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటు సహకరించిన మల్లిపూడి రాంబాబు, మాదేపల్లి సత్యానందరావులకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి పార్టీ ఇచ్చిన బాధ్యతలను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గ పార్టీ క్యాడర్ తో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తగు ప్రణాళికలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## డిఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన జి. వి. రావు

ప్రజాభూమి, రామచంద్రపురం



మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి సలీం భాషాను మర్యాదపూర్వకంగా కలిసారు. డి.ఈ.ఓను రావు ఆత్మీయంగా సత్కరించారు ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ విద్యా పరంగా చైతన్యం గల అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఈఓ గా సలీం భాషా భాద్యతలు స్వీకరించడం ఆనందదాయకం అన్నారు .ఈ సందర్భంగా డిఈఓ మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తికి కృషి చేస్తున్న జి.వి.రావు కృషి అభినందనీ యమని ఈసంధర్భంగా అన్నారు.

## ఏమయ్యా సుభాష్.. ఓటర్ నమోదు శాతం బాగా పెంచావ్!

### మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు ప్రశంసలు.

ప్రజాభూమి, రామచంద్రపురం



మన మంచి కోరే వారే మనల్ని గద్దిస్తారు ప్రేమిస్తారు వారేమన నిజమైన ఆప్తులు అని సీఎం చంద్రబాబు మరోసారి నిరూపించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో బుదవారం జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.రావయ్య సుభాష్ స్వల్ప కాలంలో ఓటరు నమోదు శాతాన్ని 90% దాటించి యువ నాయకుల సత్తా చూపించావు.అలా కసిగా పనిచేయాలి అంటూ ప్రోత్సహించారు. ఇదే దూకుడుతో పనిచేస్తే నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది. అంటూ చంద్రబాబు కితాబు ఇచ్చారు.మంత్రివర్గంలో యువతకు ప్రాధాన్యత ఇచ్చింది కూడా అందుకే అంటూ ప్రశంసించారు. మంత్రి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సీఎం దృష్టికి వివరించారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని ఈసందబర్బంగా హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, స్వల్ప కాలంలో ఊహించని రీతిలో వాటర్ నమోదు 90 శాతం పైగా పెంచేందుకు కృషి చేసిన మంత్రి సుభాష్ ను అభినందించారు. యువకులైన మీలో ఉత్సాహం నింపేందుకు బాధ్యత గల సీఎంగా నా ప్రోత్సాహం, సహకారం, అవసరమైతే అప్పుడ ప్పుడు గద్దింపులు కూడా ఉంటాయని చమత్కరిం చారు. ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమం ప్రజలకు తెలిసేలా ప్రజా ప్రతినిధులు అంతా సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రతి మనిషికి నేత్రాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అను ఐ కేర్ వైద్య నిపుణులు వెల్లడించారు. స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో అను ఐ కేర్, పడా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ కంటిపూడి చంద్ర శారద ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 500 మంది విద్యార్థులకు వైద్యనిపుణులు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు ఇప్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా అను ఐ కేర్ మరియు పడాల చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అను ఐ కేర్ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లమిల్లి కృష్ణబాబు ఆధ్వర్యంలో మాలాధారణ చేసిన 18 మంది సత్య స్వాములు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవర దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్,ఈవో రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు ఏలేశ్వరంలో వేంచేసి యున్న అనంతలక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం వద్ద 18 రోజులు సత్యదీక్ష మాలధారణ చేశారు.భక్తులకి ఆలయం వద్ద స్వామివారికి అభిషేకం పూజ తర్వాత అర్చకులు పొన్నూరు సత్యనారాయణ ఆచార్య నరసింహఆచార్య సత్యస్వామి మాలాధారణ చేశారు.ఈ సందర్బంగా సత్య దీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు మాట్లాడుతూ 13 తేదీన అన్నవరంలో స్వామి వారి తెప్పోత్సవం,15వ తేదీన స్వామివారి గిరిప్రదక్షిణలో సత్య స్వాములు,భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.సత్య స్వాములు బూరుగుపూడి, చిన్నఏలూరు,లింగంపర్తి, ప్రత్తిపాడు చుట్టుపక్కల భక్తులు 82 మంది మాలాధారణ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోపి,పొట్ల సత్యనారాయణ,ఉల్లూరి త్రిమూర్తులు,వట్టూరి అమ్మోజి,పసుపులేటి అర్జునరావు,సూర్య కుమారి,నామాల శీను,దాడిశెట్టి శేషగిరిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో యువకుల మృతి దురదృష్టకరం

### మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్

ప్రజా భూమి ఉండ్రాజవరం



విద్యుత్ ఘాతంతో యువకులు మృతి చెందడం దురదృష్టకరమని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారంఉండ్రాజవరం మండలం లోని తాడిపర్రు లో ఇటీవల సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఫ్లెక్సీలు కడుతు విద్యుతాఘాతం తో మరణించిన వారి కుటుంబ సభ్యులను రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తరపున మృతుల కుటుంబాలకు ఆయన సానుభూతి ప్రకటించారు. రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విద్యుత్ ఘాతం తో మృతి చెందిన యువకులు గొల్ల వీర్రాజు, మారిశెట్టి మణికంఠ, పామర్తి నాగేంద్ర, కాశగాని కృష్ణ ల కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం స్వయంగా అందించారు. కుటుంబాలకు ఆధారమైన యువకులు అకాలంగా మృత్యువాత పడటం దురదృష్టకరమని సంతాపం వ్యక్తం చేశారు.

## నిత్యావసర సరుకులు సబ్సిడీ ధరల్లో వినియోగదారులకు సరఫరా చేయ్యాలి

**ధరల్లో వ్యత్యాసాలు బహిరంగంగా ప్రదర్శించాలి**
**ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి**
**క్షేత్ర స్థాయిలో తనిఖీలు సందర్భంలో అక్రమ నిలువలు గుర్తించాలి**
**- కలక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



నిత్యవసర వస్తువులు, కూరగాయలు ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, హోల్ సేల్, రిటైల్ రంగంలో ధరలను విశ్లేషణ చెయ్యాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.బుధవారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం కలక్టర్, జాయింట్ కలెక్టర్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వినియోగ దారులకి అందుబాటులో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు ఉండేలా పర్యవేక్షణా తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఉల్లిపాయలు , ఆయిల్ సబ్సిడీ ధరల్లో వినియోగదారులకి అందుబాటులో ఉంచుతున్నా, తగిన ప్రచారం కల్పించడం లో నిర్లక్ష్యం కారణంగా వినియోగ దారులు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు తక్కువ రేటుకు ఆయిల్, ఉల్లిపాయలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి అని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ సమక్షంలో ప్రతిరోజూ ధరలు వ్యత్యాసాలు, ఎక్కడ లభ్యత అవుతుందో తెలుసుకుని, ఆమేరకు రైతు బజార్లలో, మార్కెటింగ్, పౌర సరఫరాల, స్వయం సహాయక సంఘాల మహిళలు అధ్వర్యంలో మరిన్ని ఔట్లెట్స్ ఏర్పాటు దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. రేపటి నుంచి రైతు బజార్లలో, ఇతర ఔట్ లెట్స్ వద్ద రేట్ చార్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు.

బియ్యం, ఆయిల్, ఉల్లిపాయలు, కందిపప్పు రోజు వారి అమ్మకాల వివరాలు ఎస్టేట్ ఆఫీసర్లు అందజేయాలన్నారు. పామాయిల్ ఎమ్ ఆర్ పి రూ 116 ఉండగా రైతు బజార్లలో రూ.110 లకు, సన్ ఫ్లవర్ ఆయిల్ ఎమ్ ఆర్ పి రూ.165 ఉండగా రైతూ బజార్లో రూ.124 లకే లభ్యత్స్ అవుతోందని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు. అదే విధంగా వినియోగ దారులకు ఫైన్ రకం బియ్యం కేజీ రూ.47-చొప్పున, కందిపప్పు రూ .150 కే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు, ఇప్పటి వరకూ బియ్యం 3,380.50 క్వింటాలు 72786 మంది వినియోగాధరులకు రూ.150 చొప్పున కందిపప్పు 978.89 క్వింటాలు అమ్మకాలు జరిగాయన్నారు. అదే విధంగా ఆయిల్ కౌంటర్ వద్ద క్యూఆర్ కోడ్ ద్వారా ధర ఒక్కంటికి రూ.110 చొప్పున 263 మంది వినియోగాధరులకు 696 పామ్ ఆయిల్ ప్యాకెట్ (850గ్రామ్స్ ) మరియు సన్ ఫ్లవర్ ( పొద్దు తిరుగుడు పువ్వు) ధర ఒక్కంటికి రూ.124/- లు చొప్పున 213 ఆయిల్ ప్యాకెట్ (910 గ్రామ్స్ ) వినియోగదాలకు విక్రయించినట్లు తెలిపారు. ఉల్లిపాయలు కర్నూలు రకం కేజీ రు.26 లకి, మహారాష్ట్ర ఉల్లి రూ.50 కి రైతు బజార్లలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఇతర కూరగాయల ధరలు విషయములో హేతుబద్ధత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

### ఖరీఫ్ సీజన్ సేకరణ పై సమీక్ష

ధాన్యం సేకరణ వేగవంతం చెయ్యాలని, క్షేత్ర స్థాయిలో కోతలు చేపడుతున్న ఆర్ ఎస్ కె వారీగా వివరాలు సేకరించి, వాటిని ఎక్కడ విక్రయం చేస్తున్నారు, తదితర అంశాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. నల్లజర్ల, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు మండలం పరిధిలో ఖరీఫ్ సీజన్ కోతలు జరుగుతున్నట్లు, అదే సమయంలో పెరవలి లో కూడా కోతలు ప్రారంభం అయ్యాయని అధికారులు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సగటున వెయ్య మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, క్షేత్ర స్థాయిలో కోతలు 3 వేల మెట్రిక్ టన్నుల ఉండగా మిగిలిన వాటికి చెందిన వివరాలు సేకరించాలని కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర కంటే ఎక్కువగా లభించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. బ్యాంక్ గ్యారంటీ జమ చెయ్యని వాటికీ బ్లాక్ లిస్టులో పెట్టవలసిన అవసరం ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటన సందర్భంలో అక్రమ నిలువల్ని గుర్తించే అవకాశం ఉందని కలెక్టరు తెలిపారు. క్షేత్ర స్థాయి పర్యటన లు మొక్కుబడిగా చేయ కూడదు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్ చిన్న రాముడు, డీఎస్ఓ, కె వి ఎస్ ఎం. ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి, ఎస్. మాధవ రావు, లీగల్ మెట్రాలజీ ఏసి, కే. సా మ్యూల్ రాజు, ఎడి మార్కె టింగ్, ఎం. సునీల్ వినయ్, వాణిజ్య పన్నుల అధికారి, కె. రాజశేఖర్, ఆయిల్స్ ప్రెసిడెంట్ పి. సురేష్ కుమార్, పప్పు దినుసుల ప్రెసిడెంట్, పి. పెరు మాళ్ళు, ఉల్లిపాయలు ట్రేడింగ్ ప్రెసిడెంట్, మజ్జి రాంబాబు, పాల్గొన్నారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తూకం, తేమ శాతం, రికార్డుల నిర్వహణ డేటా ఎంట్రీ పరిశీలన - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి చాగల్లు



ప్రస్తుత 2024-25 ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు చేసేందుకు రైతు సేవా కేంద్రాల సిబ్బంది పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆకస్మికంగా చాగల్లు మండలం ఉనగట్ల, నెలటూరు రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి... అక్కడ రికార్డులు, డేటా ఎంట్రీ నమోదు, కోతలు కోసిన వివరాలు కొనుగోలు ప్రక్రియ పై వాకబు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరణ కోసం జిల్లా వ్యాప్తంగా 220 రైతూ సేవా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ జిల్లాలో 9.2 శాతం కోతలు పూర్తి అయ్యాయన్నారు. నేలటూరు ఆర్ ఎస్ కె పరిధిలో 700 హెక్టార్ల విస్తీర్ణం సాగు చెయ్యగా, 120 హెక్టార్ల విస్తీర్ణంలో కోతలు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. అదే విధంగా ఉనగట్ల ఆర్ ఎస్ కె పరిధిలో 650 హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చెయ్యగా 150 హెక్టార్ల విస్తీర్ణం కోతలు ఇప్పటి వరకు పూర్తి అయినట్లు తెలిపారు. కోతలు పూర్తి అయిన చాలా చోట్ల రైతులు కుప్పలు వేసి అరబెట్టడం జరిగిందనీ, వాటికీ సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసినట్లు తెలిపారు. 2200 హెక్టార్ల విస్తీర్ణంలో ఫైన్ వెరైటీ, 6650 హెక్టార్ల విస్తీర్ణంలో నార్మల్ వేరైటీ కోతలు పూర్తి అయినట్లు తెలియా చేశారు. సుమారు 42 వేల మెట్రిక్ టన్నుల కోతలు పూర్తి కాగా, ఒపెన్ మార్కెట్ లో ఫైన్ రకం 2,100 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాలలో 10,378 మెట్రో టన్నులు కొనుగోళ్లు చేపట్టడం జరిగిందన్నారు.కలెక్టరు వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, తహసిల్దార్ ఎమ్. మెరికమ్మ తదితరులు,

## సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు మార్గదర్శకాలు మేరకు హెల్మెట్ ధారణ పై అవగాహన కల్పించాలి

**ద్విచక్ర వాహనదారులందరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.**
**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






ద్విచక్ర వాహనాలు నడిపే వారందరు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదాలు పై అవగాహనా కార్యక్రమానికి జిల్లా జడ్జి గంధం సునీత ముఖ్య అతిథిగా హాజరై ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశాలు, రాష్ట్ర హైకోర్టు వారి సూచనల మేరకు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ద్విచక్ర వాహనాన్ని నడిపే వారందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. హెల్మెట్లు ధరించని కారణంగా ప్రమాద సమయంలో గాయాలు ఎక్కువగా తగిలే అవకాశం ఉందని పేర్కొన్నారు. గత మాసంలో ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ర్యాలీని కూడా నిర్వహించడం జరిగిందని స్పష్టం చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద బ్యాంకర్స్, హార్లిక్స్ ఫ్యాక్టరీ, ఏపీ పేపర్ మిల్క్ యాజమాన్యాలతో సంప్రదించి వారి సహకారంతో హెల్మెట్ పంపిణీ ప్రక్రియకు జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా హెల్మెట్ కొనుగోలు చేయలేని ప్రభుత్వ కళాశాలలో పేద విద్యార్థులకు, జూనియర్ అడ్వకేట్లకు గత 15 రోజులు క్రితం 148 హెల్మెట్లను పంపిణీ చేసామన్నారు. స్టేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వారు సహకారంతో 250 హెల్మెట్లను పంపిణీ నిమిత్తం అందచేశారన్నారు. నేడు ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బాలికలకు, బాలురుకు, జూనియర్ అడ్వకేట్లకు హెల్మెట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన రెండు రకాల ఉపయోగాలు ఉన్నాయని అనుకోని ప్రమాదాలకు గురైనప్పుడు సురక్షితంగా గాయాలు నుంచి తప్పించుకొని ప్రాణాలను కాపాడుకొనే అవకాశం ఉందన్నారు. హెల్మెట్ ధరించలేదని డిఫెన్స్ వాదన కూడా ఉండదన్నారు. నేడు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ చేసే విధంగా మార్గదర్శకాలు ఇచ్చిన సుప్రీంకోర్టు, హైకోర్టు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా మేము అడిగిన వెంటనే బ్యాంకర్ల ప్రతినిధులు ముందుకు వచ్చి హెల్మెట్లను పంపిణీ నిమిత్తం అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సేవాధికార సంస్థ సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్ బాబు,బార్ అసోసియేషన్ సెక్రెటరీ పి.రమేష్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ టి.శ్రీనివాస్, కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ జి. రఘుకుమార్,బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ కెవిఎన్, ప్రసాద్ ఆర్ట్స్ కళాశాల, ఉమెన్స్, ఎస్ కే వి టి కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు , జూనియర్ అడ్వకేట్లుతదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నిబంధనలు మేరకు ఇసుక కార్యకలాపాలు రాత్రి వేళ నిషిద్ధం

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారి ఉత్తర్వులు మరియు ప్రభుత్వ నిబంధనలను మేర ఇసుక కార్యకలాపాలు చేయుట నిషిద్ధం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి వేళల్లో ఇసుక త్రవ్వకాలు నిర్వహించరాదు మరియు అనుమతి పత్రాలు లేకుండా రవాణా చేసిన యెడల శిక్షార్హులు అని పేర్కొన్నారు . ఈ సందర్భంలో సామాన్య అవసరాలకు మించి ఇసుక అక్రమ నిల్వలు చేయరాదని జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఇసుక కమిటీ, తూర్పు గోదావరి జిల్లా ఛైర్మన్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి జిల్లాలో దాడుల వివరాలు తెలియ చేస్తూ ఈ నెల 2 వ తేది న జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులు, తూర్పు గోదావరి జిల్లా మరియు రెవిన్యూ డివిజన్ అధికారి, కొవ్వూరు వారు రవాణా అనుమతి పత్రములు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేయుచున్న 3 వాహనాలను గుర్తించి స్టేషన్ హౌస్ ఆఫీసర్, కొవ్వూరు పోలీసు స్టేషను వారికి తదుపరి ఆదేశాలు వచ్చు వరకు తగు చర్యల నిమిత్తం అప్పగించుటమైనది.ఈ నెల 5 తేది న జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులు, తూర్పు గోదావరి జిల్లా మరియు రెవిన్యూ డివిజన్ అధికారి, రాజమహేంద్రవరం వారు రవాణా అనుమతి పత్రములు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేయుచున్న 3 వాహనాలను గుర్తించి స్టేషన్ హౌస్ ఆఫీసర్, ధవళేశ్వరం పోలీసు స్టేషను వారికి తదుపరి ఆదేశాలు వచ్చు వరకు తగు చర్యల నిమిత్తం అప్పగించుటమైనది.

5 వ తేది రాత్రి సమయంలో జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి, రాజమహేంద్రవరం వారు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గామన్ బ్రిడ్జి వద్ద బిల్లులు లేకుండా వెళుతున్న వాహనాలు ఇసుక అక్రమ రవాణా చేయుచున్నట్లు 3 వాహనాలను గుర్తించి స్టేషన్ హౌస్ ఆఫీసర్, రాజమహేంద్రవరం వారికి తదుపరి ఆదేశాలు వచ్చు వరకు తగు చర్యల నిమిత్తం అప్పగించిఉన్నారు. జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ అధికారులు 1 వాహనాన్ని గుర్తించి తగు చర్యల నిమిత్తం పోలీసు స్టేషను వారికి అప్పగించిఉన్నారు. 6తేది ఉదయం జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి, రాజమహేంద్రవరం వారు రెవెన్యూ సిబ్బందితో కలసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ముగ్గళ్ళ గ్రామంలో 03 ఇసుక అక్రమ నిల్వ ప్రాంతాలు. జగన్ కాలని- 192 క్యూ.మీ.,
ముగ్గళ్ళ సుబ్రహ్మణ్యం స్వామి గుడి బయట పాశాలమ్మ తల్లి గుడి ఎదురుగా - 45 క్యూ.మీ.,
ముగ్గళ్ళ గ్రామం గోదావరి మాత బొమ్మ వెనుక వీధిలో- 84 క్యూ.మీ., గుర్తించి, మొత్తం ఇసుక పరిమాణం 321 క్యూ.మీ, గా నిర్ధారించి గ్రామ రెవెన్యూ అధికారి వారికి తగు చర్యల నిమిత్తం అప్పగించటమైనదని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి తెలియ చేశారు.

ప్రజాభూమి
అనంతపురము/ప్రకాశం/తిరుపతి

## పశుగణన కరపత్రాలను ఆవిష్కరించిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలో మంగళవారం గజ్జలకొండ పశువైద్యాధికారి డాక్టర్ వి అశోక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎన్యుమరేటర్ అనిత లు కలిసి ప్రతి ఇంటికి తిరిగి పశుగణన స్టిక్కర్లను ఇంటింటికీ అతికించి గ్రామంలో ఉన్న గొర్రెలు మేకలు ఆవులు, గేదెలు ,పందులు, కుక్కల ను గుర్తించి 21వ అఖిలభారత పశు గణన సేకరణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి పశుసంవర్ధక శాఖ అధికారులు వచ్చినప్పుడు తగిన సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి ,గంగరాజు, ఎర్రయ్య ,శివ, ఆంజనేయులు నాగార్జున, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో రబీ సీజన్లో రైతులు బీమా కట్టుకుంటేనే నష్టపరిహారం వస్తుంది. రైతులు ఏ పంటకు ఎంత కట్టుకోవాలో ప్రభుత్వము ప్రకటన విడుదల చేసినది. ప్రతి ఒక్క రైతు మీసేవ కేంద్రంలో కానీ సి ఎస్ సి కేంద్రంలో కానీ బీమా నమోదు చేసుకోవచ్చని తెలియజేయుచున్నాను. రైతులు ఇంకా ఏవైనా మరిన్ని వివరములు కావాలంటే మీ సమీప మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి వివరములు తెలుసుకోవచ్చని ఆయన అన్నారు

## పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన హెచ్.ఓ రమేష్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం రాయవరం చింతకుంట గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం హేచ్.ఓ రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మిరప పంటను పరిశీలించి, రైతులకు మిరప పంటలో చేపట్టవలిసిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. తదుపరి రాయవరం, చింతకుంట గ్రామాల యందు గ్రామసభ ఏర్పాటు చేసి ప్రస్తుతం రబీ సీజన్ లో సాగు చేసిన మిరప పంటకు కూడా ప్రధానమంత్రి ఫసల్ బీమా ఎకరాకు 525రూపాయలు చెల్లించి, రైతులు పంటల బీమాలో చేరవచ్చునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాయవరం, చింతకుంట రైతుసేవా కేంద్రం సిబ్బంది చింత వెంకటేశ్వర్లు, దుగ్గెంపుడి వెంకటేశ్వర్లు మరియు రాయవరం చింతకుంట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## 15 నుండి గుడ్డం రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**- 16న కళ్యాణోత్సవం- 17న బ్రహ్మరథోత్సవం**





ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన గుడ్డం రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి నాగేంద్రుడు తెలిపారు. 15న ఉదయం సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రాకారోత్సవం అంకురార్పణ నిర్వహించనున్నట్లు చెప్పారు. 16న ధ్వజారోహణం, ప్రవేశం, సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి కళ్యాణోత్సవం జరుగుతుందని తెలిపారు. అలాగే 17న ప్రాకారోత్సవం, ధాత్రి హోమం, మధ్యాహ్నం ఒంటిగంటకు స్వామివారి బ్రహ్మరథోత్సవం జరుగుతుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు ముత్తైదువులకు వడిబియ్యం, 5 గంటలకు అన్నమయ్య గానలహరి, సాయంత్రం 7 ఏడు గంటలకు సహస్ర దీపాలంకరణ జరుగుతుందన్నారు. దీనికి తోడు 18న సుప్రభాత సేవ, ప్రాకారోత్సవం, వంటి పూజలు జరుగుతాయన్నారు. 19వ తేదీ ప్రాకారోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానం, సాయంత్రం 6 గంటలకు వెండి ముత్యాల పల్లకిలో నగరోత్సవం వంటి పూజలు జరుగుతాయన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## శ్రీవేమాలమ్మకుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని...!

ప్రజాభూమి,చంద్రగిరి:

తిరుపతి రూరల్ మండలం,మంగళంలో వెలసి ఉన్న శ్రీ వేమాలమ్మ ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో అమ్మవారికి కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ కుంభాభిషేక మహోత్సవానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరికి శ్రీ వేమాలమ్మ ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులతో కలిసి పూర్ణకుంభంతో పులివర్తి నానికి ఘన స్వాగతం పలికారు. అనంతరంశ్రీ వేమాలమ్మ అమ్మవారికి పులివర్తి నాని పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి, ఇష్టకామ్యార్థి పలసిద్ధిరస్తు, మనోవాంఛాఫల సిద్ధిరస్తు, పునర్ దర్శన ప్రాప్తిరస్తు... అంటూ పులివర్తి నానికి ఆశీర్వచనం చేశారు. అనంతరం శివాలయం కు వెళ్లిశివుడునిదర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడుస్తాం: శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నియోజకవర్గంలోని పలు ఆర్డిఎస్ఎస్ పనులను ప్రారంభించారు. మార్కాపురం మండలంలోని పెద్ద యాచవరం గ్రామం, తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు, కొనకనమిట్ల మండలంలోని చౌటపల్లి గ్రామం, పొదిలి మండలంలోని కంబాలపాడు గ్రామాల్లో ఆర్ డి ఎస్ ఎస్ పనులనుప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా గ్రామాల్లో నూతనంగా కరెంట్ స్తంభాలను వేసి గ్రామాల్లో కొత్త లైన్లను వేస్తారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సచివాలయాల్లో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని కొన్ని సమస్యలను



అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రైతుల ఉన్నతే ప్రభుత్వ ఎజెండా అని అందుకే గ్రామాల్లో మరియు రైతుల కళ్ళల్లో ఆనందం నింపేందుకు ఈ ఆర్ డి ఎస్ ఎస్ పథకం ద్వారా నూతన కరెంటు లైన్లను ఏర్పాటు చేస్తామని తద్వారా రైతుల పొలాలకు గ్రామాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని భావించి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు అన్ని గ్రామాల్లో ఈ పథకం ద్వారా నూతన కరెంట్ లైన్లను ఏర్పాటు చేయాలని సూచించారని ముఖ్యమంత్రి సూచనల మేరకు నిరంతరం.కష్టపడినియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ఆయా మండలాల తెలుగుదేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## తీరనున్న పురం నీటి సమస్య -ఫలించిన కమిషనర్ శ్రమ

**-గొల్లపల్లి రిజర్వాయర్ లో రెండో మోటర్ ప్రారంభం**

ప్రజాభూమి, హిందూపురంటౌన్

పట్టణంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలన్న మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు సంకల్పం బుధవారంతో ఫలించింది. గొల్లపల్లి నీటి రిజర్వాయర్ వద్ద ద్వితీయ మోటార్ ను వినియోగంలోకి తీసుకొచ్చారు. గత మూడు నాలుగు నెలలుగా హిందూపురం పట్టణంలో పది, పదిహేను రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సంఘం శ్రీనివాసులు హిందూపురం పట్టణంలో నెలకొన్న నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం, ఏఈ జనార్దన్ లతో కలిసి సమస్యపై చర్చించారు. గొల్లపల్లిలో ఒక మోటార్ మాత్రమే పని చేస్తోందని, ఏ క్షణంలో ఆగిపోయినా పట్టణానికి నీటి సరఫరా ఆగిపోతుందని వివరించారు. దీంతో సమస్యను ఎలాగైనా పరిష్కరించాలని ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగారు. వెంటనే గొల్లపల్లి



ఇంటెక్ వెల్ వాటర్ సప్లై వద్ద 350 హెచ్.పి. మోటార్ ఏర్పాటు చేసి దానిని బుధవారం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఇంజనీర్లతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా మోటార్లు సక్రమంగా పని చేయాలంటే ప్యానల్ బోర్డు సైతం బాగా ఉండాలని సూచించి, వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఇంజనీర్లకు కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ, హిందూపురం పుర పాలక సంఘానికి గొల్లపల్లి నుంచి పూర్తి స్థాయిలో నీటి సరఫరా అవుతుందని, పథకం ప్రారంభ సమయంలో మూడు ప్రాంతాలలో పంపింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో పాటు మూడు ప్రాంతాలలో మూడు మోటార్లు, మూడు పంపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే రెండు మోటార్లు మాత్రమే ఏర్పాటు చేశారన్నారు. ఇందులో గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద ఒక మోటార్ మరమ్మత్తుకు గురైంది. దీంతో ఒక మోటారు మాత్రమే పని చేయడంతో మోటారుకు విశ్రాంతి ఇవ్వాల్సి రావడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండేదన్నారు. మూడు పంపింగ్ స్టేషన్లను పూర్తిగా పరిశీలించామని, మూడు ప్రాంతాలలో మోటార్లు, పంపులు, ప్యానల్ బోర్డులను మరమ్మత్తు చేయించడంతో పాటు ఎస్ కే డి నగర్ పంపింగ్ స్టేషన్ వద్ద ఒక ట్రాన్స్ ఫార్మర్ ఉం డడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండదన్నారు. ఇక్కడ అదనపు ట్రాన్స్ ఫార్మర్ ఉన్నప్పటికి మరమ్మతుకు గురైందని, దీనికి సైతం మరమ్మత్తు చేయించి, నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపడుతామన్నారు. ఈ సమస్యలను పరిష్కరించి పట్టణానికి నిరంతరం నీటి సరఫరా జరిగే విధంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టమన్నారు. హిందూపురంలో నెలకొన్న నీటి సమస్యను పత్రికలు వెలుగులోకి తీసుకొచ్చాయని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పా ల్గొన్నారు.

## స్వేచ్ఛను హరిస్తున్న కూటమి ప్రభుత్వం: అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం

**వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేసులు పెడుతున్న కూటమి ప్రభుత్వం**

**రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తోందా ? లేదా రెడ్ బుక్ రాజ్యాంగమా? అంటూ నిలదీత**

**ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టం**

ప్రజాభూమి, అనంతపురము

ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛను కూటమి ప్రభుత్వం అణచివేస్తోందని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం విమర్శించారు. బుధవారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు మొఘల్ సైఫుల్లా బేగ్, నరసింహులుతో కలిసి మేయర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నడుస్తోందా, లేక రెడ్ బుక్ లో రాసుకున్న రాజ్యాంగం నడుస్తోందా? అన్న అనుమానం కలుగుతోందని అన్నారు. సోషల్ మీడియాలో వైకాపా కార్యకర్తలు, సామాన్య ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తే కేసులు నమోదు చేయడం ప్రజల స్వేచ్ఛను హరించినట్లేనన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కే లేకుండా చేయాలన్న ఉద్దేశంతోనే సోషల్



మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై విచ్చలవిడిగా కేసులు నమోదు చేయడం దారుణమని ఖండించారు. పోలీసులు కూడా చట్ట ప్రకారమే వెళ్లాలి గానీ.. తమ పరిధి దాటి వెళ్లడం సరైంది కాదని హితవు పలికారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొన్న సమయంలో కచ్చితంగా 41-ఎ నోటీసు ఇవ్వాలని, కానీ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పోలీసులు ఎందుకు అమలు చేయడం లేదని మేయర్ వసీం ప్రశ్నించారు. అధికారంలో రాకముందు చంద్రబాబు నాయుడు సాధ్యం కానీ హామీలన్నీ ఇచ్చి.. సోషల్ మీడియాలో హామీలు నెరవేర్చాలని ప్రశ్నించినందుకు.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడికక్కడ రాత్రి వేళలోనూ, ప్రయాణంలో ఉన్న వారిని, వ్యాపారం చేసుకుంటున్న వారిని, పొలాల్లో ఉన్న వారిని ఉన్నఫలంగా అదుపులోకి తీసుకుంటున్నారని.. వారిని ఎక్కడికి తీసుకెళుతున్నారో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ఇప్పటిదాకా 90 దాకా కేసులు నమోదు చేశారంటే.. రాష్ట్రంలో రాజ్యాంగం అమలవుతోందా? అన్న అనుమానం కలుగుతున్నదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా, అరెస్టులు చేసి అణగ దొక్కాలని చూసినా, సోషల్ మీడియా కార్యకర్తలపై ఎన్ని కేసులు నమోదు చేసినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పోలీసులు కూడా ప్రభుత్వ పెద్దలు ఏది చెబితే దానికి తల ఊపడం మానుకుంటే ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం ఉంటుందని హితవు పలికారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేసులు నమోదు చేసినంత మాత్రాన ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్నటువంటి వ్యతిరేకత తగ్గిపోతుందా? మేయర్ ప్రశ్నించారు.

## భాను కిరణ్ అనంతపురం వస్తాడా?

**- మద్దులచెరువు సూరి హత్య కేసులో బెయిల్ పై విడుదలైన భాను**

**- అనంత జిల్లా ఫ్యాక్షన్ చరిత్రలో పరిటాల రవి వర్సెస్ మద్దులచెరువు సూరి ఘటనల్లో సూరికి కుడి భుజంగా భాను కిరణ్**

**- జీవిత ఖైదు విధించినా.. బెయిల్ రావడంతో అనంత జిల్లాలో ప్రకంపనలు**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

మద్దలచెరువు సూరి-పరిటాల రవి మధ్య జరిగిన ఫ్యాక్షన్ హత్యల పరంపర ఘటనల నేపథ్యంలో.. ముద్దులచెరువు సూరి హత్య కేసులో ముద్దాయి భాను కిరణ్ బెయిల్ పై విడుదల కావడం అనంతపురం జిల్లాలో చర్చలకు దారి తీసింది. ఫ్యాక్షన్ నేపథ్యంలో మద్దుల చెరువు సూరి (గంగుల సూర్యనారాయణ రెడ్డి) పేరు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితమే. అనంతపురం జిల్లాలో పరిటాల రవి హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తూ క్షమాభిక్షపై విడుదలైన సూరి హైదరాబాద్లో హత్యకు గురయ్యారు. ఆస్తి తగాదాల నేపథ్యంలో 2011 జనవరి 4న సూరికి సన్నిహితుడైన భాను కిరణ్ ఈ హత్య చేసినట్లు రుజువు కావడంతో అతనికి కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష కోర్టు విధించింది. దాదాపు 12 సంవత్సరాలు పాటు



చంచల్ గూడ జైల్లోనే బాలు కిరణ్ శిక్షణ అనుభవిస్తున్నాడు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం కింది కోర్టు శిక్ష విధించిన తర్వాత ఆరు సంవత్సరాలలోపు విచారణకు రావాల్సి ఉంటుంది. లేనిపక్షంలో నిందితుడు బెయిల్ పొందడానికి అర్హుడు అవుతాడు. ఈ పరిస్థితుల్లో తనకు అన్యాయంగా కింది కోర్టు శిక్ష విధించిందని హైకోర్టుకు అప్పీల్ చేసుకున్న ఆరేళ్ల పాటు విచారణకు రాలేదు. దీంతో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి భాను కిరణ్ కు బెయిల్ మంజూరు అయినట్లు తెలుస్తోంది. ఈ నెల 11న తెలంగాణ హైకోర్టులో కింది కోర్టు తనకు విధించిన యావజ్జీవ కారాగార శిక్ష పై హైకోర్టులో విచారణ జరగనుంది. అనంతరం జరిగే పరిణామాల నేపథ్యంలో భాను కిరణ్ కు జైలు శిక్ష నుంచి విముక్తి కలిగినట్లయితే.. అనంతపురం జిల్లాకు వస్తాడా? రాడా? అన్న సందేహాలు పలు వర్గాల్లో వ్యక్తం అవుతుండడం గమనార్హం.

## చంద్రగిరి రాములవారి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని...!

ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరిలోని పురాతన రాములు వారి గుడి రూపురేఖలు మారుస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరిలోని రాముల వారీ ఆలయాన్ని బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని సందర్శించారు. చంద్రగిరి అభివృద్ధి మండలితో కలిసి ఆలయాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదండ రామస్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉన్నదని చెప్పారు. ఆలయం ముందు కోనేరు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీనిపైన నివేదికలు రూపొందించి అభివృద్ధి పరచటానికి కృషి చేస్తామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే మాట్లాడి శ్రీ రాములవారి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. చంద్రగిరిలో పార్టీలకు అతీతంగా



అభివృద్ధికి ముందుకు వెళ్తానని తెలియజేశారు. యాత్రికుల కోసం ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. విజయనగర పాలకుల నాటి వైభవాన్ని రాములవారి ఆలయానికి తిరిగి చేకూర్చటానికి కృషి చేస్తామని, ఆలయ అభివృద్ధికి దాతల సహాయం కూడా తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ పంపిణీ సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ గా నెల్లేపల్లి మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి, చంద్రగిరి:

ఆంధ్రప్రదేశ్ దక్షణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆపరేషన్ సర్కిల్, తిరుపతి యొక్క స్టాండింగ్ కౌన్సిల్ గా నెల్లేపల్లి మధుసూదన రెడ్డి ని ప్రభుత్వంనియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి తనకు అప్పజెప్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలుతెలిపారు. అనంతరం సదరు సంస్థ సీఎండీ కె.సంతోష రావ్ కు, నెల్లేపల్లి మధు సూదన రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగులకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంస్థఉద్యోగులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# సినిమా

## ఆ.. 3 పాయింట్లు చాలా కీలకం


కిరణ్ అబ్బవరం

"క" మూవీ క్లైమాక్స్‌ను కొత్తగా చెప్పడానికి ప్రయత్నించాం. ఇలాంటి క్లైమాక్స్‌తో ఇంత వరకు ఏ సినిమా రాలేదు. అందుకే కొత్తదనం మీరు ఫీల్ కాకపోతే నేను సినిమాలు చేయను అనే బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చాను' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు.

చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించిన చిత్రం 'క'. దర్శక ద్వయం సుజీత్, సందీప్ రూపొందించిన ఈ చిత్రం దీపావళి సందర్భంగా ఈ నెల 31న తెలుగులో రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు. సినిమా విడుదల సందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం మీడియాలో సంభాషించారు.

- 'క' అంటే ఏంటి?, ఈ మూవీ కథ ఏంటి అనేది మీకు క్లైమాక్స్‌లో రివీల్ అవుతుంది. దర్శకులు సందీప్, సుజీత్ ఈ కథ చెప్పినప్పుడు నెక్ట్స్ ఏం జరుగుతుంది అనేది ఊహించలేకపోయాను. అలాగే దర్శకులు చెప్పిన షాట్ మేకింగ్ కూడా కొత్తగా అనిపించింది.
- చాలా మంది 'కాంతార, విరూపాక్ష' సినిమాలతో పోలుస్తున్నారు. కానీ అలా ఏమాత్రం ఉండదు. ఇది సైకలాజికల్‌గా వెళ్ళే సినిమా. ఇందులో ఎలాంటి డివోషనల్ పాయింట్స్ ఉండవు. ఎవరు?, ఏంటి?, ఎక్కడ అనే సస్పెన్స్‌తో మూవీ సాగుతుంది. ప్రతీసారి ఈ మూడు పాయింట్స్ ప్రేక్షకుల్ని ట్రిగ్గర్ చేస్తుంటాయి. 1977లో కృష్ణగిరి అనే ఊరిలో ఉండే అభినయ వాసుదేవ్ అనే పోస్ట్ మ్యాన్ క్యారెక్టర్‌లో నటించాను. ఈ పాత్ర కోసం చాలా హోం వర్క్ చేశాను.
- రాధ పాత్రలో తన్వీరామ్ చేసింది. ఈ పాత్ర ద్వారా మా క్యారెక్టర్స్ రివీల్ అవుతుంటాయి. సత్యభామ క్యారెక్టర్‌లో నయన్ సారిక కనిపిస్తుంది. తను అభినయ వాసుదేవ్ లవ్ ఇంట్రెస్ట్‌గా నటించింది. వీరిద్దరివీ కీలక పాత్రలే. నాగ చైతన్య మా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా వస్తున్నారు. నా ఫిల్మోగ్రఫీలో ఒక మంచి మూవీగా ఇది నిలుస్తుంది.

## 10 భిన్న ప్రేమకథలు



వీరశంకర్, మనోహర్ చిమ్మని

యూత్‌ఫుల్ లవ్‌ఎంటర్‌టైనర్స్‌కు ఎప్పుడూ ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. అలాంటి కథా కథనాలతో 'YO! 10 ప్రేమకథలు' సినిమా రాబోతోంది. ఈ చిత్రాన్ని పీసీ క్రియేషన్స్ సమర్పణలో మనూ టైమ్ మూవీ మిషన్ సంస్థ నిర్మిస్తోంది.

ఈ చిత్రానికి మనోహర్ చిమ్మని దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది.

ఈ వేడుకకు దర్శకులు వీరశంకర్, చంద్రమహేశ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మూవీ పోస్టర్ పై దర్శకుడు వీరశంకర్ క్లాప్ కొట్టారు.

దర్శకుడు మనోహర్ చిమ్మని మాట్లాడుతూ, 'యో... అనే మాట యువతకు ప్రతీక. ఈతరం యువతీయువకుల ఆలోచనలు, జీవనశైలి చుట్టూ అల్లిన 10 ప్రేమ కథల సమాహారం ఈ సినిమా. ఒక్కో ప్రేమకథ ఒక్కో జోనర్లో ఉంటుంది. అయితే ఈ ప్రేమకథలన్నింటికీ లక్ష్యం ఒక్కటే ఉంటుంది. ఆ లక్ష్యమే ఈ సినిమాను యువతరం ప్రేక్షకులకు కనెక్ట్ చేస్తుంది. ఈ సినిమాలో పది మంది పాపులర్ హీరో, హీరోయిన్లు నటిస్తున్నారు. సపోర్టింగ్ రోల్స్‌లో కూడా పాపులర్ సహనటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ నటిస్తున్నారు. నవంబర్ చివరివారం నుంచి వైజాగ్, గోవా, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని అద్భుతమైన లొకేషన్స్‌లో షూట్ చెయ్యబోతున్నాం. ఈ ప్రారంభ వేడుకలో ప్రదర్శించిన ఇంట్రో వీడియో, ఈ చిత్ర పోస్టర్ డిజైనింగ్‌ను ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌తో చేశాం. ఈ సినిమాలోని ఇంకా చాలా అంశాల్లో ఏఐని ఉపయోగిస్తున్నాం' అని తెలిపారు.

## డబ్బు కోసం తీసిన సినిమా కాదు


సూర్య

హీరో సూర్య నటిస్తున్న భారీ పీరియాడిక్ చిత్రం 'కంగువ'. శివ దర్శకుడు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రధారులు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు.

ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు.

నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది.

ఈ నేపథ్యంలో వైజాగ్‌లో నిర్వహించిన 'కంగువ' మెగా ఈవెంట్‌లో నిర్మాత జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ, 'ఇలాంటి అత్యంత ప్రతిష్టాత్మ మూవీ చేయటానికి మీ అభిమానం ఓ కారణమైతే, మరో కారణం రాజమౌళి ఇచ్చిన స్ఫూర్తి' అని అన్నారు.

'ప్రతి దర్శకుడికి ఒక ఎపిక్ మూవీ చేయాలని ఉంటుంది. నాకూ అలాంటి అవకాశం ఈ సినిమాతో దొరికింది. బ్యూటీఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది' అని డైరెక్టర్ శివ చెప్పారు.

హీరో సూర్య మాట్లాడుతూ,'వైజాగ్‌తో మాకు ఎంతో అనుబంధం ఉంది. నేను ఇలాంటి భారీ సినిమా చేసేందుకు నా భార్య జ్యోతిక సపోర్ట్ ఎంతో ఉంది. ఈ సినిమా డబ్బు కోసం చేసింది కాదు, మీ అందరికీ ఒక గొప్ప సినిమా ఇవ్వాలని చేసిన ప్రయత్నం' అని తెలిపారు.

## ఒగ్గు కళాకారుల జీవన చిత్రం




మమత ఆర్ట్ ప్రొడక్షన్ బ్యానర్ పై బన్నీ రాజు హీరోగా ఒగ్గు కళాకారుల జీవన నేపథ్యంలో నిర్మించిన చిత్రం 'బ్రహ్మాండ'. సోమవారం ఈ చిత్ర టీజర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఆధ్యాత్మిక, గ్రామీణ కళాకారుల జీవితాల నేపథ్యంలో అరుదుగా సినిమాలు వస్తుంటాయి. తెలంగాణ సాంస్కృతిక నేపథ్యం, జానపదాలపై సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పటికి, ఇప్పటికీ ఒగ్గు కళ గ్రామీణ ప్రజలను అలరిస్తోంది. గ్రామీణ కళారూపాలు అంతరించిపోతున్నాయని ఆందోళన పడుతున్న ఇలాంటి తరుణంలో ఒగ్గు కళాకారుల కథాంశంగా 'బ్రహ్మాండ' సినిమాని తీయడం గొప్ప విషయం. ఈ సినిమా మంచి విజయం సాధించాలి. గ్రామీణ కళల్ని ఈ తరానికి తెలియజేయాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నా. ఇప్పుడు మంచి కథ ఉన్న ప్రతి సినిమా పెద్ద సినిమానే. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది' అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిర్మాత దాసరి సురేష్, దర్శకుడు రాంబాబు, హీరో బన్నీ రాజుతో పాటు ఇతర తారాగణం పాల్గొన్నారు.

## ఈ అవార్డు నా సినీ జీవితానికి పరిపూర్ణత ఇచ్చింది

### - ఏఎన్నార్ జాతీయ అవార్డు ప్రదానోత్సవంలో చిరంజీవి



చిరంజీవి తన నట జీవితంలో మరో ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు.

ఏఎన్నార్ జాతీయ అవార్డును బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ ఆయనకు ప్రదానం చేశారు. సోమవారం అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన అక్కినేని జాతీయ పురస్కార ప్రదానోత్సవ వేడుకకి ముఖ్య అతిథిగా అమితాబ్ బచ్చన్ హాజరయ్యారు.

తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన తనయుడు నాగార్జున ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, 'నాకు పద్మభూషణ్, పద్మ విభూషణ్, గిన్నీస్‌బుక్‌లో స్థానం..ఇలాంటివి ఎన్ని వచ్చినా ఈ అవార్డు విషయంలో నా భావోద్వేగం వేరుగా ఉంది. నా వాళ్ళు నన్ను గుర్తించి అవార్డు ఇవ్వడం గొప్ప విషయంగా అనిపించింది. అందుకే నాగార్జునకి ఇది నాకు అన్ని పురస్కారాలకు మించిన అవార్డు అని చెప్పా. ఈ అవార్డు నా సినీ జీవితానికి పరిపూర్ణత ఇచ్చింది. దేవానంద్, లతా మంగేష్కర్, అమితాబ్ బచ్చన్, రేఖ, హేమామాలిని, కె.బాలచందర్ వంటి గొప్పవాళ్ళకు ఇచ్చిన పురస్కారం నాకు దక్కడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా. జీవితాంతం ఈ అనుభూతిని మనసులో పెట్టుకుంటాను' అని అన్నారు. 'తెలుగు సినిమాలోనే కాకుండా మొత్తం సినీ ఇండస్ట్రీలో ఏఎన్నార్ సత్తా చాటారు. ఎంతో మందికి వినోదాన్ని పంచారు' అని అమితాబ్ బచ్చన్ చెప్పారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం చిరంజీవిది అని, ఆయనతో తనకి ఉన్న అనుబంధాన్ని నాగార్జున ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## కుటుంబ భావోద్వేగాల సమాహారం


మీనాక్షి చౌదరి

'నేను మొదటిసారి తల్లి పాత్ర పోషించాను. ఇది నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. నా చిన్నప్పుడు మా అమ్మ ఎలా ఉండేదో తెలుసుకొని, అందుకు తగ్గట్టుగా పాత్రలో ఒదిగిపోయాను. ఇందులో నేను పోషించిన సుమతి పాత్ర ప్రేక్షకులకు మరింత చేరువవుతుందనే నమ్మకం ఉంది' అని కథానాయిక మీనాక్ష చౌదరి అన్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమైంది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. మీనాక్షి చౌదరి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. దీపావళి కానుకగా ఈనెల 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కథానాయిక మీనాక్షి చౌదరి చిత్ర విశేషాలను మీడియాతో షేర్ చేసుకున్నారు.

- 'గుంటూరు కారం' తర్వాత సితార బ్యానర్‌లో ఇది నా రెండో సినిమా. దుల్కర్ సల్మాన్, వెంకీ అట్లూరితో కలిసి పని చేయటం మంచి అనుభూతినిచ్చింది. బ్యాంకింగ్ నేపథ్యంలో కొన్ని సిరీస్‌లు వచ్చాయి. కానీ కుటుంబ భావోద్వేగాలను ముడిపెడుతూ వెంకీ అట్లూరి ఈ కథ రాసిన విధానం నాకు బాగా నచ్చింది. ఎమోషన్స్‌తో కూడిన ఒక బ్యూటీఫుల్ జర్నీ ఈ మూవీ. అలాగే నా పాత్ర కూడా బాగా నచ్చింది.
- డబ్బు కారణంగా మధ్యతరగతి మనిషి జీవితంలో, అతని కుటుంబంలో ఎలాంటి మార్పులు వచ్చాయనే దాని చుట్టూ ఈ కథ తిరుగుతుంది. భాస్కర్ దగ్గర ఏమీ లేనప్పుడు తనని తనగా ఇష్టపడుతుంది సుమతి. ప్రేమను పంచే కుటుంబం, బతకడానికి అవసరమైనంత డబ్బు ఉంటే చాలు అనుకునే స్వభావం తనది. అయితే దురాశ, డబ్బు కారణంగా భాస్కర్-సుమతి మధ్య ఏం జరిగింది అనేది సినిమాలో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ సినిమాతో నాకు నటిగా మంచి గుర్తింపు వస్తుందని, మరిన్ని మంచి కథలు వస్తాయని భావిస్తున్నాను.
- ఇందులో ఎమోషన్స్ బాగుంటాయి. ఫ్యామిలీ ఎలిమెంట్స్ ఉంటాయి. చూసిన ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది. ఇదొక కామన్ మ్యాన్ కథ. అందరికీ నచ్చుతుంది. నేను నటించిన 'మట్కా, మెకానిక్ రాకీ' విడుదలకు సిద్ధమవుతున్నాయి. వెంకటేష్, అనిల్ రావిపూడి సినిమాలో నటిస్తున్నాను. మరికొన్ని చర్చల దశలో ఉన్నాయి.

# సినిమా

## ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే చిత్రం


సాయిపల్లవి, శివకార్తికేయన్

'రెండు వారాలు క్రితం సాయి పల్లవి ఇంట్రో వీడియో చూశాను. అప్పుడే 'అమరన్' సినిమా చూడాలని డిసైడ్ అయ్యాను. ఇది చాలా అద్భుతమైన స్టోరీ. ఇలాంటి కథలు ప్రేక్షకుల మనసులో చిరస్థాయిగా నిలిచి పోతాయి' అని దర్శకుడు నాగ్ అశ్విన్ అన్నారు.

హీరో శివకార్తికేయన్ నటించిన బయోగ్రాఫికల్ యాక్షన్ చిత్రం 'అమరన్'. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి కమల్ హాసన్, ఆర్.మహేంద్రన్ నిర్మించారు.

దీపావళి సందర్భంగా ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ఠ మూవీస్ బ్యానర్ ద్వారా ఈనెల 31న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు డైరెక్టర్ నాగ్ అశ్విన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

హీరో శివకార్తికేయన్ మాట్లాడుతూ, 'ఇదొక రియల్ హీరో స్టోరీ. మేజర్ ముకుంద్ వరదరాజన్, ఇందు రెబెకాల ట్రూ స్టోరీ. ఒక సోల్జర్ జీవితం ఎలా ఉంటుందో డైరెక్టర్ రాజ్‌కుమార్ అద్భుతంగా చూపించారు. ఈ సినిమాలో నేను మేజర్ ముకుంద్ రోల్ చేశాను. కమల్‌హసన్ ఈ చిత్రాన్ని నిర్మించడంతో మరింత స్పెషల్ సినిమాగా మారింది' అని తెలిపారు.

'ఇది నేషనల్ వైడ్‌గా సెలబ్రేట్ చేసుకునే సినిమా. అందుకే భాషతో సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నాం. శివ కార్తికేయన్, సాయి పల్లవి అంకితభావంతో పని చేశారు' అని దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి అన్నారు.

> నేను చేసే ప్రతి సినిమా ప్రేక్షకులకి నచ్చాలని చాలా అంకితభావంతో పని చేస్తాను. 'అమరన్' లాంటి సినిమాతో మరోసారి మీ ముందుకు రావడం చాలా గర్వంగా ఉంది. ఇది రియల్ సోల్జర్ జర్నీ. ఇటీవల ఆర్మీ వాళ్లకి ఈ సినిమా చూపించినప్పుడు మా లైఫ్ కూడా ఇలాగే ఉందని చాలా ఎమోషనల్ అయ్యారు.
>
> - హీరోయిన్ సాయి పల్లవి

## సరికొత్త కథతో 'మజాకా'


సందీప్ కిషన్

ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న హీరో సందీప్ కిషన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'మజాకా'. ఇది హీరోగా ఆయనకు 30వ సినిమా. త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం వైజాగ్‌లో జరుగుతోంది. 20 రోజుల ఈ భారీ షెడ్యూల్‌లో యాక్షన్ బ్లాక్స్‌తో పాటు ప్రధాన తారాగణంపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

తాజాగా మేకర్స్ ఓ ఆసక్తికర అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సందీప్ కిషన్- రీతూ వర్మల హ్యూమరస్ అనౌన్స్‌మెంట్ వీడియో అందర్నీ ఆకట్టుకుంటోంది.

ఈ జోడి తమ డైనమిక్ పెర్ఫార్మెన్స్‌లతో అన్ లిమిటెడ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. రావు రమేష్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీ గుత్తా, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ పోపూరి, సంగీతం: లియోన్ జేమ్స్, డీవోపీ: నిజార్ షఫీ, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి.

## సంక్రాంతి రేసుకి సై..


వెంకటేష్

రాబోయే సంక్రాంతి రేసు మరింత రసవత్తరంగా మారనుంది. ఇప్పటికే సంక్రాంతి బరిలో బాలకృష్ణ 109వ చిత్రం, రామ్‌చరణ్, దర్శకుడు శంకర్‌ల 'గేమ్ ఛేంజర్' సినిమాలు ఉన్నాయి. ఈ పోటీకి మరింత హీట్ పెంచుతూ వెంకటేష్ సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని మేకర్స్ శనివారం అధికారికంగా ప్రకటించారు.

వెంకటేష్, అనిల్ రావిపూడి కలయికలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం ఇప్పటికే దాదాపు 90% షూటింగ్ పార్ట్‌ని పూర్తి చేసుకుంది. మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్‌కి సంబంధించి డబ్బింగ్ కార్యక్రమాలను కూడా ప్రారంభించింది. ఈ నేపథ్యంలో డబ్బింగ్ స్టూడియో నుంచి రిలీజ్ చేసిన వీడియో ఓ వేడుక వాతావరణాన్ని చూపిస్తోంది. వెంకటేష్, ఆయన భార్య పాత్రలో ఐశ్వర్య రాజేష్, కుటుంబంతో పాటు అందరూ ఉత్సాహంగా ఈ వీడియోలో కనిపించారు. 'ఎఫ్2', 'ఎఫ్3' వంటి బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ తర్వాత వెంకీ, అనిల్‌రావిపూడి కాంబోలో రాబోతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో పాటు ఈ సినిమా కూడా సంక్రాంతి బరిలో ఉండటంతో ఆ అంచనాలు మరింతగా పెరిగాయని చిత్ర బృందం తెలిపింది.

దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ గ్రిప్పింగ్ ట్రైయాంగిల్ క్రైమ్ డ్రామాలో వెంకటేష్ ఎక్స్‌గర్ల్ ఫ్రెండ్‌గా మీనాక్షి చౌదరి కనిపించనుంది.

ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, వి.టి.గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కాబ్రా, చిట్టి తదితరులు ఇతర తారాగణం.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఏ.ఎస్.ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో- రైటర్స్: ఎస్. కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి.వెంకట్, వీఎఫ్ఎక్స్ :నరేంద్ర లోగిసా.

## క్లైమాక్స్‌ని ఎవ్వరూ ఊహించలేరు


నయన్ సారిక, తన్వీరామ్

'ఈమధ్య కాలంలో భిన్న నేపథ్యాలతో ఎన్నో సినిమాలు వచ్చాయి. వాటితో పోలిస్తే 'క' సినిమా చాలా వైవిధ్యంగా ఉంటుంది. సినిమా ప్రారంభమైన తొలి నిమిషం నుంచే 'క' ప్రపంచానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు' అని నాయికలు నయన్ సారిక, తన్వీ రామ్ అన్నారు.

హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ 'క'. నయన్ సారిక, తన్వీ రామ్ కథానాయికలు.

చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ తెరకెక్కించిన ఈ సినిమా దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 31న తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

తెలుగులో ఈ సినిమాను ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు. సినిమా విడుదల నేపథ్యంలో నాయికలు నయన్‌సారిక, తన్వీరామ్ మీడియాతో ముచ్చటించారు.

### సత్యభామగా అలరిస్తా : నయన్‌సారిక

'నేను 'ఆయ్' సినిమాలో నటిస్తున్న టైమ్‌లో ఈ సినిమా అవకాశం వచ్చింది. డైరెక్టర్ సందీప్ చెప్పిన కథ బాగా నచ్చింది. ఇందులో సత్యభామ పాత్రలో నటించా. 'గం గం గణేశా'లో మోడ్రన్‌గా, 'ఆయ్'లో ట్రెడిషనల్‌గా కనిపించా. వాటికి భిన్నమైన రోల్ ఈ సినిమాలో చేశా. ఈ కథ విన్నప్పుడు క్లైమాక్స్ మనసులో గుర్తుండిపోయింది. థియేటర్స్‌లో మూవీ రిలీజ్ అయ్యాక ప్రేక్షకులు కూడా ఇదే అనుభూతికి లోనవుతారు'.

### సర్‌ప్రైజ్ చేసే పాత్రలు : తన్వీరామ్

'ఈ సినిమాలో రాధ అనే క్యారెక్టర్ చేశాను. రాధ ఒక స్కూల్ టీచర్. అభినయ వాసుదేవ్, సత్యభామ ఒక టైమ్ ఫ్రేమ్‌లో కనిపిస్తే, నేను మరో పీరియడ్‌లో కనిపిస్తా. నా పాత్రకు, వారి పాత్రలకు మధ్య కనెక్షన్ ఏంటనేది స్క్రీన్ మీదే చూడాలి. అలాగే కృష్ణగిరి అనే ఊరు కూడా ఒక కీ రోల్ ప్లే చేస్తుంది. ప్రతి క్యారెక్టర్‌లో ట్విస్ట్‌లు, టర్న్లు ఉంటాయి. క్లైమాక్స్ మాత్రం మరో స్థాయిలో ఉంటుంది. మా అందరినీ కథకు బాగా కనెక్ట్ చేసింది పతాక సన్నివేశాలే. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ అయ్యాక మంచి రెస్పాన్స్ వచ్చింది. నా ఫ్రెండ్స్, ఫ్యామిలీ అంతా మూవీ చూసేందుకు వెయిట్ చేస్తున్నారు. సెకండ్ పార్ట్‌కు 'క' సినిమాలో లీడ్ ఉంటుంది. ఈ సీక్వెల్ గురించి మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు'.

## ఆర్మీ యూనిఫామ్‌ని కొనలేం



అజిత్ దాల్మియా నిర్మాణంలో దర్శకుడు ప్రమోద్ కుమార్ తెరకెక్కించిన చిత్రం 'ఫౌజా'. కార్తీక్ దమ్ము, ఐశ్వర్యా సింగ్, పవన్ మల్హోత్ర ప్రధాన పాత్రల్లో నటించారు. రాహి ప్రొడక్షన్స్, పీకే ప్రొడక్షన్ సమర్పణలో వచ్చిన ఈ హిందీ సినిమా అందర్నీ అలరించింది.

ఈ చిత్రానికి మూడు జాతీయ అవార్డులు లభించడం విశేషం. ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రసాద్‌ల్యాబ్స్‌లో ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్ర కథానాయకుడు కార్తీక్ దమ్ము, హీరో విజయ్‌ధరన్ దాట్ల, ఏపీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ దమ్ము మురళీ మోహన్, హర్యానా ప్రిన్సిపల్ సెక్రటరీ డా. డి.సురేష్, కాంతి డి.సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హీరో కార్తీక్ దమ్ము మాట్లాడుతూ, 'సినిమాకి భాషా సరిహద్దులు ఉండవు. మరీ ముఖ్యంగా ఇలాంటి చిత్రానికి భాషతో సంబంధం ఉండదు. త్వరలోనే తెలుగు, తమిళ భాషల్లోకి ఈ చిత్రం రానుంది. అందరూ మా సినిమాను చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

'ఇది ఎప్పటికీ ఎవర్‌గ్రీన్ మూవీ. ఈ సినిమాకు మూడు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. తెలుగు ప్రేక్షకులను సైతం ఈ సినిమా అలరిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని మరో హీరో విజయ్ ధరన్ దాట్ల చెప్పారు.

నిర్మాత అజిత్ దాల్మియా మాట్లాడుతూ, 'డబ్బులు ఎన్ని ఉన్నా కూడా బ్రాండెడ్ బట్టల్ని కొనగలం. కానీ ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌ని మాత్రం కొనలేం. దాన్ని కష్టంతో, ఇష్టంతో సాధించుకోవాలి. దేశ భక్తి ఉంటేనే అది మన సొంతం అవుతుంది అని చూపించే సినిమా ఇది' అని తెలిపారు. 'దేశం అంటే ప్రేమ, భక్తి ఉన్న ప్రతీ ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుంది' అని దర్శకుడు ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్: యుగ్ భూషల్.

## సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పూర్వపు విద్యార్థులు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల మండలంలోని నల్లపురెడ్డి పల్లెలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984 – 85 సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో సరస్వతీ మాత విగ్రహాన్ని బుధవారం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమల్నాథ శర్మ మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులు సరస్వతి మాత విగ్రహంతో పాటు, విగ్రహానికి రక్షణగా ఏర్పాటు చేయబోయే గ్రిల్స్ తో కలిపి సుమారు 60 వేల రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని ఆయన ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో బి రామకృష్ణయ్య , వెంపలాకు రవీంద్రుడు,భాస్కర్ రెడ్డి రామ మల్లేశ్వర్ రెడ్డి, అంబకపల్లె బాలుడు, శ్రీనివాసరెడ్డి, కుళ్లాయప్ప, రామ్మోహన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి,రామిరెడ్డి,షరీఫ్, రాజేశ్వరి,సావిత్రి, అంకాలమ్మ రమణ, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

## తల్లం తిరుపాలుశెట్టి మరణించినా నేత్రదానంతో ఆయన చూపు సజీవం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణం బాకరాపురం లోని తల్లం తిరుపాలు శెట్టి (70 సంవత్సరాలు) మరణించడం తో ఆయన భార్య భ్రమరాంబ, కుమారుడు పవన్ కుమార్, కోడలు లక్ష్మీ ప్రసన్న లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని ఇంటికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు మట్టి పాలు కాకుండా కాపాడుకుని అంధత్వం తో బాధ పడుతున్న అంధులకు దానం చేసి అంధుల జీవితాలలో వెలుగులు నింపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, కావున మనిషి మరణించిన తరువాత నేత్రదానం చేయదలచిన వారు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి నేత్రాలు దానం చేసి మరణం తరువాత కూడా జీవించేలా,అంధులకు ఈ ప్రపంచాన్ని చూపించే ఈ బృహత్కార్యం దేవుడు మనిషి జన్మ కు ఇచ్చిన గొప్ప అవకాశం గా భావించి ప్రతి ఒక్క కుటుంబం అందరహిత సమాజం నిర్మాణం లో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు కాంబోజి మహేష్, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## శిల్పారామం,ఉలిమెల్ల లేక్ సందర్శించిన నూతన సీఈఓ స్వామి నాయుడు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల శిల్పా రామం, ఉలిమెల్ల లేక్ ని మంగళ వారం సాయంత్రం రాష్ట్ర శిల్పారామం నూతన సీఈఓ వి. స్వామి నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల శిల్పారామం కార్యాలయంలో ఏఓ సుధాకర్, కార్యాలయ సిబ్బం ది, ఫీల్డ్ సిబ్బందితో పలు అంశాలపై మాట్లాడారు. శిల్పారామం,ఉలిమెల్ల లేక్ అభివృద్ధికి అవసరమై న అనుమతుల కోసం వెంటనే నివేదిక ఇవ్వాలని తెలిపారు. బోటింగ్ పాండ్ లో బోటు షికారు చేసే వారు తప్పక లైఫ్ జాకెట్లు దరించేలా చూడాలన్నా రు. శిల్పారామం, ఉలిమెల్ల లేక్ లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో అన్ని శిల్పారామంలో కూడా ఇవే నిబం ధనలు వర్తింప చేస్తున్నటు తెలిపారు.ఈ కార్యక్ర మంలో శిల్పారామం ఏఓ సుధాకర్, ఏఈ వెంకట సుబ్బయ్య, ఫీల్డ్ సూపర్వైజర్లు ఇస్మాయిల్, సుబ్బా రావు, వరప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, పులివెందుల

నేడు పులివెందుల పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ జేఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అహోబిలాపురం పాఠశాల సమీపం లో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయు సంద ర్భంగా పట్టణంలోని ఉలిమెల్లరోడ్డు,అహోబిలాపు రం,గాయత్రి నగర్ కాలనీ, అన్న క్యాంటీన్ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు, ఉల్లి మెల్ల లేక్ శిల్పారామం, టిటిడి కళ్యాణమండపం బ్యాక్ సైడ్ , తదితర ఏరియాలలో గురువారం ఉదయం 9గంట ల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు సహకరించాలని జేఈ రమేష్ కోరారు.

## ముగిసిన ఆహార కల్తీపై సర్టిఫికెట్ కోర్సు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పులివెందులలోని కెమిస్ట్రీ,ఫిజిక్స్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో కల్తీ ఆహారంపై నిర్వహించిన సర్టిఫికెట్ కోర్సు బుధవారంతో ముగిసింది.ఈ కార్య క్రమంలో భాగంగా ఆహార కల్తీ నిరోధక చట్టాల గురించి ఎ. విశ్వనాథరెడ్డి విద్యార్థులకు అవగాహ న కల్పించారు.ఈ కార్యక్రమంలో కె. రఘు రామి రెడ్డి, నాగార్జున ఫర్టిలైజర్స్, కడప వారు పాల్గొని మిల్లెట్స్ ప్రయోజనాలను, కల్తీ ఆహారంలో ఎలా జరుగుతున్నది, కల్తీ లేని ఆరోగ్యాన్నిచ్చే ఆహారాన్ని ఎలా తీసుకోవాలి అని వివరించారు. కల్తీ ఆహారం తీసుకోవడం వలన అనేక అనారోగ్యాలతో పాటు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని, జంక్ ఫుడ్ మంచిది కాదని తెలియజేశా రు. ఆహారాన్ని నమిలి మింగాలని, నీటిని నెమ్మది గా తాగాలని, సూర్యోదయంలో వాకింగ్ చేయడం వల్ల డి విటమిన్ సమృద్ధిగా లభిస్తుందని, వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని వివరించారు.అనంత రం సర్టిఫికెట్ కోర్స్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు, కోర్స్ కో ఆర్డినేటర్స్ ఎల్.సుధీర, డా.సి. బాలనారాయణ, డాక్టర్ .యు. శ్రీనిత ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## రైల్వే కోడూర్ అంగన్వాడిలపై పాత అక్రమ కేసులు ఎత్తివేయాలి

### - సిఐటియు డిమాండ్!

ప్రజా భూమి ఒంటిమిట్ట:




అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో డిసెంబర్ 14 2023 సంవత్సరంలో అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నాలు చేస్తే, పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు మేరకు, కోడూరు పోలీస్ స్టేషన్లో, 11 నెలల తర్వాత, 41 నోటీసు ఇవ్వడం దుర్మార్గమని, ఇది చాలా అన్యాయం అని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి, పి. జాన్ ప్రసాద్, తీవ్రంగా ఖండించారు. బుధవారం, కోడూరు సిఐటియు ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ, ఆరోజు ధర్నాలు నిర్వహించింది, ఎవరికి ఆటంకం లేకుండా, ఐసిడిఎస్ ఆఫీసు వద్ద, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద మాత్రమే, కానీ పంచాయతీ సెక్రెటరీ అతని ఎవరో తెలియదు, సంబంధం లేనిది, ఆరోజుకి సచివాలయం కార్యాలయం ప్రారంభోత్సవమే కాలేదు, గత ప్రభుత్వంలో, వైసిపి నాయకులు, పోలీసుల పైన ఒత్తిడి తెచ్చి, అక్రమ కేసులు, అంగన్వాడి నాయకులు పైన పెట్టించడం చాలా దుర్మార్గం అన్నారు. 353, 341, 506, 34, సెక్షన్లో సెక్రటరీ విధులకు ఆటగా కలిగించారని, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు అనుబంధం, కోడూరు ప్రాజెక్టు, అధ్యక్షురాలు, రమాదేవి, ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షురాలు, ఆయన, శ్రీలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాధా కుమారి, కోశాధికారి, జి పద్మ, పైన తప్పుడు ఫిర్యాదులతో అక్రమ కేసులు పెట్టారని, దాన్ని ఇప్పుడు, నోటీసులు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. పోలీసులు 41 నోటీస్ ఇచ్చే వరకు,అసలుకి కేసులు ఉన్నాయనే విషయం ఇంతవరకు ఎవరికీ తెలియదు అన్నారు. కమిషనర్, అక్రమ కేసులు ఎత్తివేస్తామని చెప్పినా అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అంగనవాడి ఉద్యమాన్ని అనచాలని ప్రయత్నం చేసిఫలమైందన్నారు. దానికి మూల్యం చెల్లించుకుందన్నారు. కొత్త ప్రభుత్వ ఏర్పడడానికి, అంగన్వాడీలు ప్రధాన భూమిక పోషించారన్నారు. అటువంటి వారి పైన, గత ప్రభుత్వంలో పెట్టిన కేసులు, ఇప్పుడు ఓపెన్ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇటువంటి విధానం పైన, పోలీసుల పైన విశ్వాసం కోల్పోతారని, చెప్పారు.తక్షణం అక్రమ కేసులు ఎత్తివేయాలని, డిమాండ్ చేశారు. అక్రమ కేసుల ద్వారా ఉద్యమాలు ఆపలేరని హెచ్చరించారు.

## రైతులకు అనునిత్యం పంట అధిక దిగుబడులపై సలహాలిస్తూ రైతు సేవకులుగా ఉండడమే వ్యవసాయ అధికారులు ధ్యేయం

### - మండల వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకట కృష్ణారెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు



రైతులకు అనునిత్యంపంటల అధిక దిగు బడులపై సలహాలిస్తూ సేవకులుగా ఉండడమే వ్యవసాయ అధికారుల ధ్యేయం అని వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఓబులాపురం గ్రామంలో పంటలను పరిశీలించిన అనంతరం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ లో పంటలు వేసిన ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించు కోవాలన్నారు. అలాగే సాగుచేసిన శనగ పంటను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా శనగ పంటలో ఎండు తెగులు, వేరు కుళ్లు తెగులు రాకుండా రైతులు జాగ్రత్త పడాలని తెలిపారు .అలాగే ఈ తెగులు రాకుండా ఉండాలంటే ట్రైకోడెర్మా విరిడీ తో విత్తనశుద్ధి చేసుకుని ఉంటే మంచి ఫలితం ఉంటుంది అని తెలిపారు. అలాగే 100 కిలోల మాగిన పశువుల ఎరువు మరియు 10 కిలోల ట్రైకోడెర్మా విరిడీ ని పొరలు పోరాలుగా వేసుకుని బెల్లం నీటి తో కలిపి ద్రావణం చల్లుకుని తదుపరి గోనె సంచులు కప్పుకుని రోజు ఉదయం సాయంత్రం రెండు పూటల నీరు చల్లుకుని ఈ విధంగా ఒక వారం రోజుల పాటు చేస్తే బాగా( పంగస్) బూజు ఏర్పడి తదుపరి తయారు అయిన కల్చర్ ను నేరుగా పంటపొలము లో గాని మొక్కల మొదల్ల దగ్గర గాని చల్లుకుంటే మంచి పలితం ఉంటుంది అని తెలిపారు.ఎండు తెగులు మరియు వేరు కుళ్లు తెగులు రాకుండా నివారించవచ్చును అని రైతులకు సూచించారు.అనంతరం బత్తాయి తోట ను పరిశీలించి సూక్ష్మ పోషకాల గురించి రైతులకు వివరించారు.సూక్ష్మ పోషకాలు నివారణకు తగు జాగ్రత్తలు సలహాలు రైతులకు అందించినట్లు తెలిపారు.ప్రతి రైతు శనగ పంటలో బెట్ట దశకు రాకుండా నీటి తడులు అందిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చును తెలిపారు.తదుపరి ప్రత్తి పంటలో కలుపు నివారణ గురించి రైతులతో చర్చించి తగు సలహాలు సూచనలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు యమ్.రాధ, గ్రామ నాయకులు గుత్తి.ప్రేమ్ నాథ్ రెడ్డి,యమ్.రామ మోహన్ రెడ్డి, యమ్.రామసుబ్బారెడ్డి,శివారెడ్డి,మరియు గ్రామ రైతులు గ్రామ నౌకర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

### - పులివెందల ఆర్డీవో భాను శ్రీ

ప్రజాభూమి, పులివెందుల



క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకో వాలని పులివెందల ఆర్డీవో భాను శ్రీ అన్నారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ వైయస్సార్ క్రీడా ప్రాంగణంలో జిల్లాస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ఆధ్వర్యంలో అండర్ 14 అండర్ 17 అండర్ 19 బాలుర విభాగంలో సాఫ్ట్ టెన్నిస్ పోటీ లు ఘనంగా ప్రారం భమయ్యాయి .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పులివెందల ఆర్డీవో భాను శ్రీ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలలో గెలుపో టములు సమానమని అన్నింటిని స్వీకరిస్తూ ముందుకు సాగడమే ముఖ్యమని అన్నారు .ప్రతి క్రీడాకారుడు తమకు ఉన్నటువంటి అవకాశాలను వినియోగించుకోవాలని తద్వారా పతాక స్థాయికి చేరుకోవాలని ఆమె కోరారు. ప్రతి క్రీడాకారుడు తమ జీవితంలో మంచి అద్భుతమైన ఫలితాలను రాబట్టుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని ఆమె క్రీడాకారులకు సూచించారు.అలాగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి అరుణ కుమారి మాట్లాడుతూ తమ జిల్లాలో ఎంతో శ్రమకోర్చి ఎంతో కష్టపడి ఈ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని క్రీడాకారులకు ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా చాలా జాగ్రత్త వహిస్తున్నామని అన్నారు. అలాగే అబ్జర్వర్ శ్రీ రవికుమార్ మాట్లాడుతూ క్రీడా ఎంపిక లు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర జట్టు జాతీయస్థాయి పోటీల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆశించారు. అలాగే ఈ పోటీలను నిర్వహిస్తున్న టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అందరి సహాయ సహకారాలతో బాగా నిర్వహిస్తున్నామని ఎలాంటి లోటు లేకుండా మంచి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. అలాగే .వి కొండారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి మూడు పర్సెంట్ కోట గొప్ప విషయమని కొనియాడారు. టోర్నమెంట్ నిర్వాహకులు ఎం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు చాలా గొప్పగా ఉన్నాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు విద్యార్థులు క్రీడా ప్రతిజ్ఞ ఘనంగా నిర్వహించారు.

## మటన్, చేపల స్టాల్స్ ఏర్పాటుకు బహిరంగ వేలం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లె రోడ్డు లో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ మీట్ మార్కెట్ లో మటన్, చేపల స్టాల్ ఏర్పాటు కొరకు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిష నర్ రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో బహిరంగ వేలం నిర్వహించిన ప్రజల నుంచి ఎటు వంటి స్పందన రాకపోవడంతో మరలా బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు మటన్, చేపల స్టాల్స్ ఏర్పాటు చేయు వ్యాపారస్తులు 14వ తేదీ 10 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు 14వ తేదీ 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో బహిరంగ వేలం నిర్వహించబడు తుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు సంప్రదించాలని ఆయన కోరారు అలాగే పట్టణంలో ని వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లలో ఖాళీగా ఉన్న షాపులకు బహిరంగ వేలము, షీల్డ్ టెండర్ నిర్వహిస్తున్నామని కావున ఆసక్తి కలవారు 14వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## జిజిహెచ్ లో క్లిష్టతర ఎముకల చికిత్సలు విజయవంతం.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఎముకల వైద్య విభాగంలో రెండు క్లిష్టతరమైన శస్త్రచికిత్సలు చేయటం జరిగింది. వివరాల్లోకి వెళితే గైగలపాడు గ్రామం, కాకినాడ మండలంకు చెందిన 42 సంవత్సరముల వయస్సు గల వాసంశెట్టి అప్పారావుకి 2 సంవత్సరముల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలు తొడ ఎముక మోకాలు దగ్గర భాగంలో పూర్తిగా నుజ్జు అయినది. దానికి అప్పుడు శస్త్రచికిత్స వేరే చోట చేయించు కోవడం జరిగినది. అప్పటి నుండి నడక విషయంలో ఇబ్బంది రీత్య కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రితో ఎముకల విభాగాధిపతి డా.విఠల్ ని కలవటం జరిగింది. దానికి విఠల్ వెంటనే స్పందించి క్లిష్టతరమైన శస్త్ర చికిత్సను హైబ్రిడ్ ఇలిజరీవ్ టెక్నిట్ ను డావణ్య- కుమారి జి.జి.హెచ్ సూపరింటెండెంట్ ప్రోత్సాహంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య బృందంలో డా. రాజు అయ్యంగార్, ప్రొఫెసర్ నిమ్స్ హైద్రాబాద్ సహకారంతో, ప్రొఫెసర్ హెచ్ ఓ.డి. డా. వీటల్, ప్రొఫెసర్ డా. పార్థశారధి, ప్రొఫెసర్ డా. జి. ఎస్. ముఖర్జీ, అనస్థీషియ ప్రొఫెసర్ హెచ్ ఓ.డి.డా.. విష్ణువర్ధన్ , ఆర్థోపెడిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. కేతన్ కుమార్, డా. రామ్ కిషోర్,డా. నవ్య,డా. నిరూప మరియు నర్సింగ్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. ఇదే తరహా శస్త్రచికిత్సను 24 గంటల అర్థో పెడిక్ ఆపరేషన్ థియేటర్, ఇదే వైద్య బృందం మరొకరికి కూడా ఇదే రోజు సాయంత్రం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ వైద్య బృందానికి జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి ప్రత్యేక అభినందనలను తెలిపారు.



## బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొంది తప్పుదారి పట్టిస్తున్న అంకాలమ్మపేట ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు పై చర్యలు తీసుకో వాలి

### విద్యార్థి యువజన ప్రజా సంఘాలు డిమాండ్

### ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని అంకాలమ్మపేట స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతున్న మంజుల చిట్టిబాబు బిసి వడ్డెర కులానికి చెందిన వ్యక్తి అయితే ఎస్టీ ఎరుకల కింద రికార్డ్ తయారు చేసి ఎస్సార్ పొంది తప్పుడు దారిలో ఉద్యోగం చేయ డం జరుగుతోంది.ఆయన పుట్టినప్పటి నుండి పెరిగిన ఊరితో కులాన్ని జిల్లా ఉన్నత అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు కలెక్టర్ విచారణ చేసి అతను పొందిన ఉద్యోగాన్ని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని మోసపూరితంగా తప్పుడు సర్టిఫికెట్లను సృష్టించుకుని అనేక మార్గాలలో హెచ్ఎం హోదాను పొందడం ఎస్టి కులం కాకున్నా ఎస్టీ కులం అని చెప్పి ఉద్యోగం పొందడము ఎస్టి కులాన్ని చానా మోసం చేయడమే అని విద్యార్థి యువజన ప్రజా సంఘ రాష్ట్ర కన్వీనర్ కత్తి ఓబు లేసు,జిల్లా అధ్యక్షుడు గద్దం నరసింహులు డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక కులంలో పుట్టి మరొక కులంతో దొంగ సర్టిఫికె ట్లను సంపాదించుకొని ఉద్యోగం పొందిన చిట్టి బాబు పై విజిలెన్స్, ఏసీబీ అధికారులతో విచారణ చేయాలని అతని ఆస్తులను జప్తు చేయాలని ఉద్యోగం ద్వారా ప్రతినెల పొందిన జీతాలను కూడా అతని ద్వారా వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు.విద్యాశాఖను




తప్పుదారి పట్టించినందుకు ఆయన పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి అరె స్టు చేయాలని విద్యార్థి యువజన సంఘాలుగా మేము కొరతా ఉన్నాం అన్నారు.అలాగే ఈ విషయం పైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి పులివెందుల పట్టణంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని కలిసి వివరిస్తామని వారు తెలిపారు. విద్యాశాఖ ప్రిన్సిప ల్ సెక్రెటరీ కోణా శశిధర్ కు,డైరెక్టర్ విజయరామ రాజు కి విజయవాడలో ఫిర్యాదు చేస్తామని వారు అన్నారు.తక్షణమే ఇలాంటి బోగస్ ఉద్యోగులను గుర్తించి వారిని సర్వీస్ నుండి తప్పించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో, బెనర్జీ , విద్యార్థి సంఘ నాయకులు బయన్న,శీను,శేఖర్ ప్రజా నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాభూమి



# జీవకోటి మనుగడకు వృక్షాలే మూలం

## - ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించండి



ప్రజాభూమి, రాప్తాడు

జీవకోటి మనుగడకు వృక్షాలే మూలమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సర్పంచ్ సాకే తిరుపాల్, డాక్టర్ శివకృష్ణ , డాక్టర్ సుప్రజా చౌదరి అన్నారు . బుధవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో వైద్యాధికారి శివకృష్ణ ఆధ్వర్యంలో ప్రకృతి ప్రాజెక్ట్, వర్ష హాస్పిటల్ ఎండి సుప్రజా చౌదరి , సర్పంచ్ సాకే తిరుపాల్ అధ్యక్షతన వైద్య సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు నాటి వాటిని సంరక్షించడం ద్వారా సకాలంలో వర్షాలు పడి నీటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని తెలిపారు. మొక్కలు ఎక్కువ నాటడం వల్ల ఆక్సిజన్ ఎక్కువగా ఉత్పత్తి అయి జీవకోటి మునగడకు ఎంతో దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీధర్ బాబు , మూర్తి, నరసింహ , గోపాల్,అనిత, నాగలక్ష్మి , రాజు తదితరులు పాల్గొన్నారు

# వార్డుల్లో పర్యటించిన ఎమ్ఎల్ఏ, చైర్మన్



ప్రజాభూమి, తాడిపత్రి

పట్టణంలోని టైలర్ కాలనీ, విజయనగర కాలనీలలో బుధవారం శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిలు పర్యటించారు. విజయ నగర్, టైలర్స్ కాలనీల నందు శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, అధికారులతో కలిసి పర్యటించారు. వార్డుల్లో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో చేయాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించారు.

# ఎమ్ఎల్ఏ జెసి అష్మిత్ రెడ్డిని కలిసిన ఆర్డీఓ



ప్రజాభూమి,తాడిపత్రి

శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డిని అనంతపురం ఆర్డీఓ గుత్తా కేశవ నాయిడు బుధవారం కలిశారు. పట్టణంలోని శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి స్వగృహం నందు తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డిని అనంతపురం ఆర్డీఓ గుత్తా కేశవ నాయుడు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతపురం ఆర్డిఓ తాడిపత్రి ఎమ్ఎల్ఏని కలవడం చర్చనీయాంశంగా మారింది.

# ప్రెస్ క్లబ్ కి ఫ్యాన్లు, సిసి కెమెరాల వితరణ



ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం ప్రెస్ క్లబ్ అభివృద్ధిలో భాగంగా బుధవారం బిజెపి నాయకులు మేడకుర్తి హరి సీసీ కెమెరాలు, వాల్ ఫ్యాన్ ల ను ప్రెస్ క్లబ్ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సహకారం అందించడం చాలా సంతో షంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత సహాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా హరిని ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి ప్రశాంత్ కుమార్, పాత్రికేయులు ప్రదీప్, నాగేంద్ర, రాజగోపాల్, గంగయ్య, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతా శిబిరానికి ఎన్. ఎస్. పి. ఆర్. విద్యార్థిని



ప్రజాభూమి,హిందూపురం టౌన్

పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీ.కాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయి హర్షిత జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్. )వాలంటీర్ గా ఎస్కే యూనివర్సిటీచే ఎంపికై ఆంధ్రప్రదేశ్ తరఫున గుజరాత్ రాష్ట్రంలోని హేమచంద్రాచార్య నార్త్ గుజరాత్ యూనివర్సిటీ, పటాన్ లో జరిగే వారం రోజుల శిబిరానికి ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. యమ్. ప్రగతి, కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు. ఈ నెల 8 నుండి 14వ తేదీ వరకు వారం రోజుల పాటు గుజరాత్ లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో సదరు విద్యార్థిని క్లాసికల్ డాన్స్ లో ప్రదర్శన ఇవ్వనుందని ప్రిన్సిపాల్ తెలిపారు. సంవత్సరం పాటు కళాశాల ఎన్. ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన అనేక సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు గాను ఎస్కే యూనివర్సిటీ యన్.ఎస్.యస్. విభాగం సదరు విద్యార్థిని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీ. జి. వెంకటేశులు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, అధ్యాపకులు శ్రీధర్, భోజప్ప, పార్వతి, సుమంగళి, రవినాయక్, బాలిరెడ్డి, విజయలక్ష్మి, సీనియర్ సహాయకులు నరసింహులు, యన్.యస్.యస్. అధికారి రంగనాయకులు, విద్యార్థిని కుటుంబ సభ్యులు, సహచర విద్యార్థులు పాల్గొని అభినందించారు. అదేవిధంగా పోలీసు శాఖ ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన, వకృత్వపు పోటీలలో రెండింటిలోనూ ప్రథమ స్థానంలో నిలిచిన కళాశాల విద్యార్థినులు మదిహా, సిరివల్లి లను కూడా సిబ్బంది అభినందించారు.

# ప్రభుత్వ కార్యక్రమాల వినియోగంలో మహిళలు ముందుండాలి

- మహిళలు బాగా చదువుకోవాలి.. ఉద్యోగాలు చేసి వారి కాళ్ళపై స్వశక్తితో నిలబడాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.




ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

మహిళలు బాగా చదువుకోవాలి.. ఉద్యోగాలు చేసి వారి కాళ్ళపై వారు స్వశక్తితో నిలబడాలని, ప్రభుత్వ కార్యక్రమా లను అందిపుచ్చుకోవడంలో వారు ముందుం డాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం రూరల్ పరిధిలోని పంగల్ రోడ్ లో ఉన్న టీటీడీసీ కేంద్రంలో "ప్రశాంతి జిల్లా పరస్పర సహాయ సహకార సంఘాల ఫెడరేషన్ లిమిటెడ్" 20వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోనే కాకుండా దేశంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో మండల, జిల్లా సమాఖ్యలు ఏర్పాటు చేయడం, అందులో మహిళా సభ్యుల్ని సభ్యులుగా చేయడంలో అనంతపురం జిల్లా ముందుందని, ఇందుకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. "ఈ సమయంలో మా అమ్మ గుర్తొచ్చింది.. మా అమ్మ మహిళలు ఎప్పుడూ చదువుకోవాలని, ఉద్యోగాలు చేయాలని, చదువుకుంటే గౌరవం వస్తుందని, ఆదాయం వస్తే వారి కాళ్లపై నిలబడతారని, సొంతంగా నిర్ణయం తీసుకునే శక్తి వస్తుందని చెబుతూ ఉండేది" అని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సంఘంలో రుణాలు తీసుకుని ప్రతి మహిళ ఎంతో సాధన చేసి సొంత కాళ్లపై నిలుచున్నారని, ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కన పెట్టి సంఘముగా ఏర్పాటై రుణాలు తీసుకొని అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు రావాలంటే ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ప్రశాంతి జిల్లా సమైక్య ఏర్పాటై 20 సంవత్సరాలు పూర్తయింది అంటే గర్వకారణంగా ఉందన్నారు. ఎంతో నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేసి ఈ స్థాయిలో నిలవడం ఎంతో గొప్ప విషయం అని, ఇది ఇలాగే ముందుకెళ్లాలని, ఇందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు కావాల్సిన సహాయ సహకారాలు అధికారులు అందించాలని ఆదేశిస్తున్నామన్నారు. మహిళలు బాగుంటే కుటుంబం బాగుంటుందని, తద్వారా గ్రామం, దేశం బాగుంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను అందు కోవాలని, మహిళలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్ల నిర్మాణానికి అవసరమైన రుణాలు ఇవ్వాలని, దీపం -2, ఉపాధి హామీ, ఇతర ప్రభుత్వ పథకాలపై సమావేశాలను జిల్లా, మండల, గ్రామ సమైక్యలలో నిర్వహించి వాటి పట్ల అందరికీ తెలపాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందించడంలో జిల్లా ముందుండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను ప్రశాంతి జిల్లా సమాఖ్య తరఫున సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడీ బిఎన్ శ్రీదేవి, ప్రశాంతి జిల్లా సమైక్య అధ్యక్షురాలు శేకున్ బి, ఉపాధ్యక్షురాలు సుజాత, రెడ్స్ సంస్థ ప్రతినిధి భానుజా, కార్యదర్శి రాధ, అకౌంటెంట్ ప్రమీలమ్మ, సభ్యులు సుహాసిని, లలిత, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజులు విడుదల చేయాలి. విద్యారంగ సమస్యలపై చర్చించాలి

- చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్





ప్రజాభూమి, అనంతపురము

పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. సందర్భంగా అనంతపురం కలెక్టరేట్ వద్ద కొద్దిసేపు విద్యార్థి సంఘ నాయకులు, పోలీసుల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఓతూరు పరమేష్, సిద్దు మాట్లాడుతూ, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో ఉన్న సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్నప్పటికీ పెండింగ్లో ఉన్న రూ.3, 480 కోట్ల విద్యాదీవెన, వసతి దీవెన నిధులను విడుదల చేయలేదని, ఫలితంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు తెచ్చి కట్టాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా కె.ఎస్.ఆర్. జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనాలు నిర్మించాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారని, ఇంత వరకు అమలు చేయలేదని, ఇప్పటికైనా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు రూ.3 వేలకు పెంచాలని, మండల కేంద్రాల్లో ఏపీ మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, తల్లికి వందనం కింద ఇస్తానన్న 15వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, డిగ్రీ లో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని, ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ చదివి విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ వర్తింపచేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలో అసెంబ్లీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ. స్పందిస్తూ స్థానిక సమస్యలు పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపారు. కలెక్టర్, అధికారులతో రెండు రోజుల్లో చర్చలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వై టి సి రమేష్, రజిత, బంగి శివ, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, తరిమెల గిరి, జిల్లా సహాయ కార్యదర్శులు వెంకటేష్, రాచపల్లి సూర్య ప్రకాష్, శివ, భీమేష్, జిల్లా కమిటీ సభ్యులు సోము, గణేష్, మహేష్, నందు, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, విజయ్, ధన, దామోదర్, విజయ్, వలి, ఆదర్స్, తేజ, జాన్సన్, జయకృష్ణ,ధనుష్,తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ పాలన గాడిలో పడుతుంది

- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం
- టీటీడీ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు
- టీటీడీ నూతన చైర్మన్ బిఆర్ నాయుడు, పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి





ప్రజాభూమి, అనంతపురము

గత ఐదేళ్లుగా గాడి తప్పిన టీటీడీ పాలనా వ్యవహారాలు ఇక నుంచి చక్కబడుతాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తిరుమలలో బుధవారం జరిగిన 54వ టీటీడీ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్స వంలో ఆయన పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి ఆయన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం టీటీడీ నూతన ఛైర్మన్ బి.ఆర్.నాయుడును దగ్గుపాటి కలిశారు. హిందూపురం ఎంపీ పార్థసారథితో కలసి బిఆర్ నాయుడుని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డిలను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటిని ఎంఎస్.రాజు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, గత ఐదేళ్లలో టీటీడీ పాలన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాలు తిరుమలకే చెడ్డ పేరు తీసుకొచ్చేలా మారాయన్నారు. ఐదేళ్ల తర్వాత మంచి సమర్థులైన నాయకుడి చేతిలోకి టీటీడీ పగ్గాలు వచ్చాయన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టీటీడీ ఛైర్మన్ ను కలిసిన అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు హిందూపురం ఎంపీ పార్థసారధి, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరితో కలిసి ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుమలలో స్వామి వారిని ఎప్పుడు దర్శించుకున్నా.. ఒక ప్రత్యేక అనుభూతి మిగిలిపోతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు రాయల్ మురళి, రామలింగారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు రాంప్రసాద్, దరూర్ ఓబుల్ నాయుడు తదితరులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంట స్వామివారిని దర్శించుకున్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన సదస్సు



ప్రజాభూమి, అనంతపురము

నగరంలోని జిల్లా పరిశ్రమల కేంద్రం కార్యాలయంలో బుధవారం యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా సిబ్బంది, జిల్లా పరిశ్రమల శాఖ సిబ్బంది, ఏపీఐఐసీ సిబ్బంది, పారిశ్రామిక ఔత్సాహికులతో పారిశ్రామిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా, రీజినల్ కార్యాలయం ఏజీఎం జితేంద్ర కుమార్ మిశ్రా బ్యాంకు రుణాల పథకాల గురించి వివరంగా తెలిపారు. బ్యాంకులకు సంబంధించిన యూనియన్ నారి శక్తి, సువిధ పథకం, జివిస్టి గెయిన్ పథకం, ముద్ర పథకం, స్టాండ్ అప్ ఇండియా పథకం గురించి, జిల్లా పరిశ్రమల అధికారి జి.ఎం. శ్రీధర్ మాట్లాడుతూ, నూతన పారిశ్రామిక విధానము 2023-27లోని పారిశ్రామిక ప్రోత్సాహకాలను గురించి ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె.రాజశేఖర రెడ్డి సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమలకు కావాల్సిన అనుమతులు ఎలా పొందవచ్చు అనే అంశంపై వివరించారు. పరిశ్రమల అభివృద్ధి అధికారి పి.రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం పీఎంఈజీపిపై వివరించారు. పరిశ్రమల అభివృద్ధి అధికారి భువనేశ్వరి కేంద్ర ప్రభుత్వ పథకం పిఎం విశ్వకర్మ పథకం గురించి తెలియజేశారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజరు యస్.సోనీ నూతన పరిశ్రమ పారిశ్రామిక వాడాలో పెట్టడానికి భూమి కొరకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో పారిశ్రామిక ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా మేనేజరు అశోక్, డిప్యూటీ రీజినల్ హెడ్ (రీజినల్ ఆఫీస్) యధుభూషణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులతోనే పంటల్లో అధిక దిగుబడులు సాధ్యం.

## డి ఆర్ సి ఎ డి ఎ సనావుల్లా.



ప్రజా భూమి ,లేపాక్షి: రైతులు యాజమాన్య పద్ధతులను పాటిస్తే పంటల్లో అధిక దిగుబడి సాధ్యమని డిఆర్సి ఏడిఏ సనావుల్లా రైతులకు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బసవన్నపల్లి, మైదుగోళం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్సి ఏడిఏ సనావుల్ల రైతులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. ప్రస్తుతం కంది, వరి, మొక్కజొన్న పంటల్లో యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం పై రైతులకు పలు సలహాలను అందజేశారు. రైతులు వరి నాట్లు వేసేటప్పుడు వరినారును మొదలు భాగాన్ని తొలగించి నాటుకోవాలని సూచించారు. ఈ విధంగా నాటడం వల్ల కాండము తొలిచే పురుగు గుడ్లను తొలగించవచ్చున్నారు. దీంతోపాటుగా నారు విత్తన శుద్ధి చేయడం, కాలిబాటల వల్ల ప్రయోజనాలు, జింక్ సల్ఫేట్ వాడకముల ఉపయోగాలను వివరించారు. అదేవిధంగా కంది మొక్కలు అధికంగా ఉంటే వాటిని అవసరమైన మేర ఉంచి మిగిలిన వాటిని తొలగించా లన్నారు. మండల వ్యవసాయా ధికారి శ్రీలత మాట్లాడుతూ, రైతులకు రబీ సీజన్లో క్రాప్ ఇన్సూరెన్స్ పై రైతులకు వివరించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖలో అమల వుతున్న పథకాలను రైతులకు తెలిపారు. పట్టు పరిశ్రమ శాఖ అధికారి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, పట్టు పరిశ్రమ శాఖలో అమలవుతున్న రాయితీలను వివరించారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ, ఇటీవల నాటిన పండ్ల మొక్కలకు సంబంధించిన రాయితీ వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఏ ఈ ఓ లక్ష్మీనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది పార్థసారథి, హరి, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677